@vaartanews @mvnewstv
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
www.mivaartanews.com
TGBIL/25/A0512
మంగళవారం
27 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
MANA MI VARTA NEWS
సంపుటి : 02
సంచిక :114
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

## తుమ్మిడిహెట్టికి అభ్యంతరం లేదు..

# కమిటీ వేయండి



- తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎం సానుకూలం!
- ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టికి ఓకే: ఫడణవీస్
- అధికారుల కమిటీతో సమగ్ర అధ్యయనానికి ప్రతిపాదన
- 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి తెలంగాణ ప్రతిపాదన
- ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న ప్రాజెక్టు ప్రయత్నాలు
- ముంపు భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సంసిద్ధత
- ఆదిలాబాద్ గిరిజనుల అభివృద్ధికి ప్రాజెక్టు కీలకం: రేవంత్
- సాంకేతిక, పర్యావరణ అంశాల పరిశీలనకు మహారాష్ట్ర మొగ్గు
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఫడణవీస్‌కు ఆహ్వానం

హైదరాబాద్

తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశంపై ముంబయి వేదికగా తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం జరిగింది. తెలంగాణ నీటి అవసరాలు, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రను కోరారు. తమ రాష్ట్రంపై ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని, - మిగతా 11లో



## రక్షణ రంగానికి భారీ బూస్ట్

- రూ. 2.12లక్షల కోట్లతో డ్రోన్స్, గన్స్, హెలికాప్టర్స్ కొనుగోలు
- రక్షణ దళాల ఆధునికీకరణకు కేంద్రం ఆమోదం
- సైన్యం కోసం డ్రోన్లు, గన్ సిస్టమ్స్, హెలికాప్టర్ల కొనుగోలు
- సరిహద్దుల్లో నిఘా, వైమానిక దాడుల నిరోధక సామర్థ్యాలకు బలోపేతం
- నౌకాదళం కోసం క్షిపణి నిరోధక వ్యవస్థలు, ఆధునిక పరికరాలు
- వైమానిక దళం కోసం హెలికాప్టర్లు, వాతావరణ రాడార్ల కొనుగోలు
- స్వదేశీ రక్షణ పరిశ్రమలకు ప్రాధాన్యం.. 82 శాతం కొనుగోళ్ల దేశీయంగానే

## మాకూ కావాలి

# ఓ జాబ్ కార్డు!



- జాబ్ కార్డుల కోసం గ్రామీణుల దరఖాస్తులు
- కరవు పరిస్థితుల్లో ఉపాధి పనులకు పెరిగిన డిమాండ్
- కొత్త కార్డుల కోసం 2.25 లక్షల కుటుంబాల దరఖాస్తులు
- ఇప్పటివరకు 39,188 కుటుంబాలకు కార్డుల జారీ
- గిరిజన కుటుంబాలకు ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వ ఆదేశాలు
- ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ నియామకానికి చర్యలు
- వర్షాభావంతో వ్యవసాయ పనులకు దూరమైన కూలీలు
- ఉపాధి హామీ పనుల్లో అదనంగా 95 రకాల పనులు



## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

- జ్ఞానేశ్ కుమార్ కోసం మోదీ సర్కార్ అన్ని రకాల ఎత్తుగడలు వేస్తోంది
- జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణగా మోదీ సర్కార్ ఎత్తుగడలు: ఖర్గే
- ఓటరు జాబితాలపై పారదర్శకత ఏదీ?
- సీఈసీ రాజీనామా సహా మూడు డిమాండ్లు
- ఎస్ఐఆర్ నిలిపివేయాలని కాంగ్రెస్ పట్టు
- నవంబర్ 1న ఢిల్లీలో భారీ సభకు పిలుపు
- ధరల పెరుగుదలపై మోదీ సర్కార్‌పై విమర్శలు
- ఉల్లిపాయలు, చక్కెర ధరల పెరుగుదలపై ఆగ్రహం

## దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యానికి పెద్దపీట

- బ్రిక్స్ దేశాల పార్లమెంటరీ సంబంధాల బలోపేతానికి భారత్ కృషి
- ప్రపంచ సవాళ్ల పరిష్కారానికి చర్చలు, దౌత్యమే మార్గం
- పార్లమెంటరీ వ్యవస్థలో ఆవిష్కరణలు, సంస్కరణలకు ప్రాధాన్యం
- ప్రజాస్వామ్య సంస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం
- అంతర్జాతీయ సహకారంపై చర్చలకు బ్రిక్స్ ఫోరమ్ వేదిక
- సభ్య, భాగస్వామ్య దేశాల ప్రతినిధుల హాజరు

సభ్య దేశాల ప్రతినిధులతో ప్రధాని మోదీ భేటీ



## హేట్ స్పీచ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

- భావప్రకటన, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగే ప్రమాదం
- బిల్లులోని పదాలకు స్పష్టమైన నిర్వచనాలు లేవు
- రాజకీయ విమర్శలపైనా కేసులు పెట్టే అవకాశం
- అరెస్టు అధికారాల దుర్వినియోగంపై బీఆర్ఎస్ ఆందోళన
- బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణకు 30 రోజుల గడువు ఇవ్వాలి
- తెలుగు, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో బిల్లు అందుబాటులో ఉంచాలి

## క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ



- రాహుల్‌కు కోర్టులో ఊరట
- తీర్పును స్వాగతించిన కాంగ్రెస్
- గాంధేయ మార్గంలో బీజేపీపై పోరు
- ఫిర్యాదుదారుడి అర్హతపై అభ్యంతరం
- ఎనిమిదేళ్ల కేసుకు ముగింపు
- అమిత్ షాపై వ్యాఖ్యలతో వివాదం
- కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

## తెలంగాణలో వడ్లకు

# రికార్డు ధర

- క్వింటాల్‌కు రూ. 5,000 దాటిన రేటు!
- తెలంగాణలో వడ్లకు రికార్డు స్థాయిలో ధరలు
- కేసముద్రం మార్కెట్‌లో క్వింటాలు జై శ్రీరామ్ వడ్లు రూ. 5,016
- సాగు తగ్గడం, పొరుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరగడమే కారణం
- ప్రభుత్వ మద్దతు ధరను మించిపోవడంతో పౌరసరఫరాల శాఖకు సవాల్
- రిటైల్ మార్కెట్‌లో కిలో బియ్యం ధర రూ. 100కు చేరిక



హైదరాబాద్

తెలంగాణ రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ సిరుల పంట పండిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో వరి ధాన్యానికి ఎన్నడూ లేనంత రికార్డు స్థాయిలో ధర లభిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో 'జై శ్రీరామ్' రకం వడ్లు ఏకంగా క్వింటాలుకు రూ. 5,016 పలికి ఆల్ టైమ్ రికార్డు సృష్టించాయి. రాష్ట్రవ్యాప్తంగా నల్గొండ, కరీంనగర్, ఖమ్మం వంటి జిల్లాల్లో సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 3,000 నుంచి రూ. 3,500 వరకు ధర లభిస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు గతేడాదితో - మిగతా 11లో

## సర్ నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నాం

- ఫారం-6ను సవరించలేదు'.. సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్
- ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్ణయాలన్నీ ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ఏకగ్రీవంగా తీసుకున్నారు
- ఫారం- 6 ను కూడా సవరించలేదని వివరణ..
- అభిప్రాయాలు, ఆలోచనలన్నీ తుది నిర్ణయాలు కావు!



# సంపాదకీయం

## సోనియాగాంధీ బయోగ్రాఫీ వివాదాలు

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు.. రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ తన సుదీర్ఘ రాజకీయ చరిత్ర.. జీవిత ప్రయాణంలో అనుభవాలను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో ఆమె ఒక ఆత్మ కథ కూడా రాశారు. దానికి బిలాంగింగ్ జర్నీ ఆఫ్ లవ్ పేరు పెట్టారు. ఈ పుస్తకాన్ని వచ్చేనెల 10వ తేదీన విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో సోనియాగాంధీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ చేశారు.కేం బ్రిడ్జిలోని ఒక చిన్న గ్రీక్ రెస్టారెంట్లో సోనియాగాంధీ, రాజీవ్ గాంధీకి మధ్య ప్రేమ ప్రయాణం మొదలైంది. నాడు వారిద్దరు అక్కడ తరచుగా కలుసుకునేవారు. ఎన్నో తీపి జ్ఞాపకాలు.. ఎన్నో మధురమైన స్మృతులు.. నవ్వులు.. కలిసి ఆరగించిన పదార్థాలు.. వీటికి సంబంధించిన పూర్తి వివరాలను సోనియా గాంధీ తన ఆత్మకథలో ప్రస్తావించారు. ఒక ఉద్యోగ భరితమైన వీడియోను.. అప్పటి ఫోటోలను సోనియా బయట పెట్టారు.ఈ పుస్తకాన్ని దాదాపు 554 పేజీలతో రూపొందించారు సోనియాగాంధీ.. మనదేశంలో హార్పర్ కాలిన్స్ ఇండియా.. ఇంటర్నేషనల్ లెవెల్ లో ప్రఖ్యాతఆల్ఫ్రెడ్ ఎ. నాఫ్ పబ్లిక్ సంస్థలు ఈ పుస్తకాన్ని ప్రచురించాయి. సెకండ్ వరల్డ్ వార్ తర్వాత ఇటలీలో సోనియాగాంధీ బాల్యం మొదలైంది. 1965 లో కేంబ్రిడ్జిలో విద్యార్థిగా ఆమె చేరినప్పుడు రాజీవ్ గాంధీతో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమకు దారితీసింది. అనంతరం వారిద్దరు తమ బంధాన్ని పెళ్లితో మరింత పదిలం చేసుకున్నారు. రాజీవ్ గాంధీతో ఉన్న స్మృతులను.. జ్ఞాపకాలను ఎంతో భావోద్వేగమైన విధానంలో సోనియాగాంధీ ఈ పుస్తకంలో పొందుపరిచారు.. ముఖ్యంగా భారతీయ సంస్కృతికి ఎటువంటి సంబంధం లేకుండా.. ఒక విదేశీ యువతీ దేశంలో అడుగుపెట్టడం.. నెహ్రూ.. గాంధీ కుటుంబాలలో కోడలిగా.. ముఖ్యమైన వ్యక్తిగా ఇమిడిపోవడం వంటి విషయాలను ఆమె అక్షరీకరణ చేశారు.కేవలం తమ ప్రేమకు సంబంధించిన వ్యవహారాలను మాత్రమే ఇందులో సోనియాగాంధీ ప్రస్తావించలేదు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూ కుటుంబం పడిన ఇబ్బందులు.. గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు.. దేశ రాజకీయాలలో ఈ రెండు కుటుంబాలు పోషించిన పాత్ర వంటి వాటిపై ఈ పుస్తకంలో సోనియాగాంధీ వివరించారు. 1984లో ఇందిరాగాంధీ హత్యకు గురి కావడం.. 1991లో రాజీవ్ గాంధీ దుర్మరణం చెందడం వంటి దారుణాలు జరిగినప్పుడు తాను ఎదుర్కొన్న విషాదం.. అనుభవించిన మానసిక వేదనను సోనియాగాంధీ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. తన కళ్ళ ముందు రక్త సంబంధాలు విచ్ఛిన్నం కావడం.. పిల్లలు రాహుల్.. ప్రియాంకను చూసుకుంటూ.. ఒంటరిగా ఆమె సాగించిన రాజకీయ ప్రయాణాన్ని ఇందులో ప్రస్తావించినట్టు తెలుస్తోంది.సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక కాలం అధ్యక్షురాలిగా పని చేశారు. 1990 చివరి కాలంలో రాజకీయాల్లోకి సోనియా గాంధీ బలవంతంగా వచ్చారు. ముఖ్యంగా 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చినప్పుడు.. ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ.. దానిని తిరస్కరించిన విధానం.. మన్మోహన్ సింగ్ ఎంపిక.. రెండు పర్యాయాలు కేంద్రంలోకి అధికారంలోకి రావడం.. కీలకమైన సమాచార హక్కు చట్టం.. ఉపాధి వంటి పథకాలను అమలు చేయడం మట్టి విషయాలను సోనియాగాంధీ ఇందులో ప్రస్తావించారు.ఇక ఈ పుస్తకం ప్రచురణకు ముందు పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ తో వచ్చిన వివాదాలు.. మధ్యలోకి హార్పర్ కాలిన్స్ సంస్థ రావడం.. వంటి పరిణామాలు ఈ పుస్తకానికి మరింత ప్రచారం తీసుకొచ్చాయి..సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్.. ఏ జర్నీ ఆఫ్ లవ్' నవంబర్ 10వ తేదీన విడుదల కానుంది.. అయితే బుక్ రిలీజ్ అయిన తర్వాత దేశ రాజకీయాలలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోబోతాయో చూడాల్సి ఉంది.ఇంతలోనే వారందరికీ షాక్ ఇస్తూ భారత్‌లో తాము ఆ గ్రంథాన్ని ప్రచురించటం లేదని 'పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా' సంస్థ శుక్రవారం ప్రకటించింది. పుస్తకంలో కొన్నిచోట్ల తాము సూచించిన మార్పులు చేసేందుకు రచయిత (సోనియాగాంధీ) అంగీకరించలేదని, అందువల్లే భారత్‌లో ఆ గ్రంథం ప్రచురణ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. 'గ్రంథంలోని అంశాల వాస్తవికతను పరిశీలించి రచయితకు పలు సూచనలు ఇవ్వటం పబ్లిషర్‌గా మా బాధ్యత. ప్రచురణ ప్రక్రియలో ఇది సాధారణ అంశం' అని పేర్కొందిపెంగ్విన్ సంస్థ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, భావప్రకటనా స్వేచ్ఛను ఆ సంస్థ చంపేసిందని కాంగ్రెస్ నేత, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ మండిపడ్డారు. 'సోనియాగాంధీ ఆత్మకథ గ్రంథాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచురించేందుకు పెంగ్విన్ రాండమ్ కంపెనీ సిద్ధంగా ఉంది. కానీ, భారత్‌లో దాని అనుబంధ సంస్థ అయిన పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా మాత్రం ఆ గ్రంథంలో మార్పులు చేయాలని కోరుతోంది. అందుకు కారణమేంటి? ఆ సంస్థ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గింది? త్యాగం, నిబద్ధతకు సోనియాగాంధీ జీవితం ఉదాహరణ. దేశానికి ఆమె అసాధారణ సేవ చేశారు. అలాంటి గొప్ప నాయకురాలి ఆత్మకథను రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రచురించకుండా తప్పుకోవటం భావప్రకటనా స్వేచ్ఛను హత్యచేయటమే. నరేంద్రమోదీ పాలనలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించటం, మోదీ పాలన, ఆరెస్సెస్ కు సంబంధించి ఎడిటోరియల్‌లోని అంశాలను తొలగించాలని పెంగ్విన్ ఇండియా కోరింది. ఆ అంశాలను తొలగించేలా చూడాలని మోదీ ప్రభుత్వం పబ్లిషర్‌పై ఒత్తిడి తెచ్చిందా?' అని గెహ్లోత్ ప్రశ్నించారు. పెంగ్విన్ సంస్థ నిర్ణయం ఆందోళనకరమని మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ అన్నారు. ఆరెస్సె?సపై గ్రంథాలు ప్రచురించిన పెంగ్విన్ సంస్థ.. సోనియా ఆత్మకథ ప్రచురణ నుంచి తప్పుకోవటానికి చూపిన కారణం బలంగా లేదని లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్ విమర్శించారు. కాంగ్రెస్ విమర్శలను బీజేపీ తిప్పికొట్టింది. సోనియాగాంధీ తన జ్ఞాపకాలు, అనుభవాలను పుస్తక రూపంలో తెస్తున్నప్పుడు.. వాటిలో కొన్ని కల్పనలు కూడా ఉండవచ్చు కదా? అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ప్రశ్నించారు. వాటిని సరిచూసుకోవాలని పబ్లిషర్ చెప్పటంలో తప్పేముందని నిలదీశారు.

## ఎన్నికల ఘర్షణల్లో బహుజనులే బలి..!



'సమర సింహారెడ్డి గారు... చల్లం గుండాలి, మీరు హాయిగ ఉండాలి. భరత సింహారెడ్డి గారు... మీరు బాంబులివ్వాలి. మేము బాంబు లేయాలి. మీ చేతిలోని కత్తులం. మీ కాలి కింది చెప్పులం. మీరు ఉస్కో, ఉస్కో, ఉస్కో అంటే ఉరికే వేట కుక్కలం'. ఇది ప్రముఖ కవి, రచయిత గోరేటి వెంకన్న మూడు దశాబ్దాల క్రితం రాయలసీమ ఫ్యాక్షన్ ముఖచిత్రంపై రాసిన పాట. పాట సారాంశం అంతా కరుడుగట్టిన వర్గ రాజకీయాల కోసం, ఆధిపత్య కులాల బలాబలాల బరిలో తెగిపడ్డ తలల గూర్చి, కరిగిపోయిన నల్ల పూసల పుస్తెల గురించే. రాయలసీమ ఫ్యాక్షనిజానికి సామాజిక, ఆర్థిక, చారిత్రక, రాజకీయ కారణాలు చాలా ఉన్నాయి అని చరిత్రకారులు విశ్లేషిస్తారు. ఫ్యాక్షనిజాన్ని.. పాలెగాళ్ల వ్యవస్థకు ప్రతిరూపంగా వర్ణిస్తారు.

తొలుత విజయనగర రాజులే పన్నుల వసూళ్లు, శాంతిభద్రతలను కాపాడేందుకు పాలెగాళ్ల వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాజు చెప్పిన పని చేయటమే వారి విధి. దీంతో పాటు నీటి లభ్యత లేకపోవడం, కరవు పరిస్థితులు, నిరక్షరాస్యత, ఉపాధి లేకపోవడం వంటివి కూడా ఫ్యాక్షన్ పుట్టుకకు కారణాలు. తరువాత బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో పాలెగాళ్లు సొంత సైన్యం కలిగివుండి, అధికారం చెలాయించేవాళ్లు. కొందరు బ్రిటిష్ ప్రభుత్వానికి దాసోహం కాగా, ఇంకొందరు స్వాతంత్ర్యం కోసం ఎదురు తిరిగారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డిది ఎదురొడ్డిన చరిత్రే. అలాంటి పాలెగాళ్ల సంస్కృతే తరువాత రాజకీయ రూపం ధరించింది.

ఏళ్ళు గడిచినా, ఇప్పటికీ రాయలసీమ ముఖచిత్రంలో ఫ్యాక్షనిజం పూర్తిగా పోలేదు. దాని నకళ్ళు, అడుగుజాడలు కొన్ని ప్రాంతాల్లో జడలు విప్పుతూనే ఉన్నాయి. అయితే నాటి పెత్తందారులు వ్యక్తిగత కక్షలు, గ్రామాల్లో ఆధిపత్యాలు, పంతాల కోసం బడుగులను, బలహీనులను చేరదీసి, పెంచి పోషించేవారు. కర్రలు, కత్తులు, బాంబులు ఇచ్చి తిప్పేవారు. ప్రత్యర్థులపై ప్రతీకారానికి కాలు దువ్వి పంపేవారు. 1970--80 లలో కూడా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఫ్యాక్షన్ వ్యతిరేక ఉద్యమాలు జరిగేవి. పోరాట కమిటీలు పెట్టేవారు. అయితే మారుతున్న ఆధునిక సమాజంలో విద్య, ఉపాధి అవకాశాలు, టెక్నాలజీ, పారిశ్రామికీకరణ నేపథ్యంలో నాటి ఫ్యాక్షన్ కక్షలు చాలా మేరకు తగ్గాయి. చట్టాలు, పోలీసు వ్యవస్థ బలోపేతం కూడా ఈ కక్షలు తగ్గేందుకు తోడ్పడ్డాయి. ఇప్పటికీ కొందరు రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య ముసుగులో అదే ఫ్యాక్షన్ పాత్రను పోషిస్తున్నారు. అవసరాల కోసం, రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం కోసం, ఎన్నికల్లో అల్లర్లు, హింస కోసం అనుచరులను వాడుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలలో జరుగుతున్న అల్లర్లు, ఉద్రిక్తతలు చూస్తుంటే, పెత్తందారీ వర్గం పట్టు కనిపిస్తోంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలో కడిమెట్ల, ఎర్రకోట, రాళ్ళదొడ్డి, సిరాలదొడ్డి, గువ్వల దొడ్డి గ్రామాలలో నాలుగు దశాబ్దాలుగా సంస్థాగత ఎన్నికలన్నీ ఏకగ్రీవాలే. ఎలాంటి పోటీ ఉండదు. అంటే ఆ ప్రాంత రాజకీయ పెత్తందారీ కనుసన్నలలోనే ఎన్నికల బొంగరం తిరుగుతుందని అర్థం. తాజాగా పుంగనూరు, రాయచోటి, పులివెందుల, దాచేపల్లి వంటి ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు ఈ కోవలోకే వస్తాయి. అయితే ఈ ఘర్షణల్లో బలిపశువులు మాత్రం బహుజనులే. కింది కులాల అమాయకత్వం, నిరక్షరాస్యత, ఆర్థిక అవసరాలు వంటి ఎన్నో బలహీనతలను ఆసరా చేసుకుని ఇలాంటి దుందుడుకు చర్యలు జరుగుతుంటాయి. కానీ ఇప్పుడు చట్టాలు, పోలీసు వ్యవస్థ ప్రేక్షకపాత్ర పోషించేందుకు సిద్ధంగా లేదు. చట్టానికి చేతులు బారు అన్నట్లు నేరాలకు పాల్పడినవారు మూల్యం చెల్లించక తప్పదు. ఈ సందర్భంగా ఘర్షణ వైఖరిలో లభించే ప్రతిఫలానికి ఒక్కటే కొండ గుర్తు. ఏ సంఘటనలోనైనా పెద్ద తలలకు దెబ్బలు తగలవు. అనుచరులకే దెబ్బలన్నీ. ఎద్దుల కుమ్ములాటల్లో లేగదూడ కాళ్ళు విరిగినట్లు... కాళ్ళు విరిగినా, చేతులు విరిగినా పల్లకీ మోసే బోయిలవి మాత్రమే. కాబట్టి బహుజనులు అప్రమత్తంగా ఉండాలి. నాయకుని ప్రేమించటం అంటే కుటుంబ సభ్యులను జైళ్లకు పంపటం కాదని తెలుసుకోవాలి. ఇది ఎన్నికల ప్రక్రియకు మాత్రమే వర్తించదు. అడుగడుగునా జీవిత సమరంలో బహుజనులు బహుపరాక్‌గా ఉండక తప్పదు.

## స్థలకాల సందిగ్ధంలో...

స్థలకాలాలను మనిషి శాసిస్తాడా లేక స్థలకాలాలే మనిషిని శాసిస్తాయా అని అడిగితే ఠక్కున సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే, సాధారణంగా ఆ అనుశాసనం భార్యా భర్తల సంబంధంలా పరస్పరమవుతుంది; మనిషి స్థలకాలాలను శాసిస్తున్నట్టు కనిపి స్తూనే, స్థలకాలాల శాసనానికి లొంగిపోతూ ఉంటాడు. ఈ క్షణాన ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలలో అదే జరుగుతోంది. ఇంటర్నెట్ వంటి అత్యాధునిక సాంకేతిక సంపత్తి అందుబాటులోకి వచ్చి స్థలకాలాలతో మనిషి సంబంధంలో అనూహ్యమైన వేగమూ, అనేకమైన మార్పులూ తెచ్చి అతణ్ణి అరచేతి బొమ్మలా ఆడిస్తోంది. తను కనిపెట్టిన సాంకేతికత చేతిలో ఒక్కోసారి తనే చిత్తవుతూ మనిషి కళ్ళు తేలేయవలసివస్తోంది. ఎంతమంది గమనించారో కానీ, ఈ అత్యాధునిక సాంకేతికత పుణ్యమా అని కవి, రచయితలతో సహా ఏదో ఒక రచనారంగానికి చెందిన బుద్ధిజీవులందరూ ఈరోజున స్థలకాలసంబంధమైన ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక రచన ఆక్రమించుకునే జాగాను ఇక్కడ స్థలమనుకుంటే, ఆ రచన పాఠకులు, లేదా శ్రోతలముందుకు రావడానికి పట్టే సమయాన్ని కాలమనుకుందాం. లిపీ, లేఖనం అభివృద్ధి చెందని మౌఖిక సంప్ర దాయపు రోజుల్లో కవీ లేదా కథకుడూ-- శ్రోతలూ ఎదురెదురుగా ఉండేవారు కనుక స్థల కాలసంబంధమైన అంతరాలు ఉండేవికావు. లేఖన సంప్రదాయం వచ్చి, తాళపత్రాల దశను కూడా దాటి కాగితం మీద రాయడమూ, ముద్రించడమూ, ఆపైన పత్రికలూ వచ్చాక కాగితం మీద ఆ రచన ఆక్రమించుకునే నిడివి రూపంలో స్థలమూ, పాఠకులకది చేరే వ్యవధి రూపంలో కాలమూ ప్రముఖంగా అడుగుపెట్టాయి. ఇలాంటి లేఖనసంప్రదాయం తాళపత్రాలతో మొదలుపెట్టి, వందల సంవత్సరాల పాటు కొనసాగిన తర్వాత మళ్ళీ మనం స్థలకాల అంతరాలకు అవకాశం లేని వెనకటి మౌఖిక సంప్రదాయపు రోజులకు చేరుకున్నాం! ఎలాగంటే, ఆ సంప్రదాయంలో కవులూ, కథకులూ తమ రచనను శ్రోతలకు తక్షణమే అందించినట్టుగా ఈరోజున ఇంట ర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాల్లో రచయితలు తమ రచనలను పాఠకులకు తక్షణమే అందించగలుగుతున్నారు; దానికి తోడు, లేఖన, ముద్రణానుభవాలకుభిన్నంగా ఈ మాధ్యమాల్లో స్థలపరిమితులు కూడా పూర్తిగా మాయమవుతున్నాయి. ఈవిధంగా రచనాకాలచక్రం చిత్రంగా తిరిగి బయలు దేరినచోటికే వచ్చింది! మారిన ఈ పరిస్థితికి అనుగుణంగా తాము మారి, తమ రచనలను ఎలా మలచుకోవాలన్నదే ఈ రోజున ఎంతోమంది రచయితలు అప్రకటితంగా ఎదుర్కొంటున్న సమస్య. ఉదాహరణకే చూడండి, ఆయా రచనాప్రక్రియల్లో చేయి తిరిగినవారిలో అనేకులు నిన్నటివరకూ దిన, వార, మాస పత్రికలు నిర్దేశించిన స్థలకాలపరిమితులకూ, ప్రమాణాలకూ లోబడి రాయడానికి అలవాటుపడినవాళ్ళు; అలాగే తమ రచన పాఠకు లకు చేరేందుకు పట్టే వ్యవధికీ మానసికంగా సిద్ధమై ఉండేవారు. నేరుగా పుస్తకరూపంలో తమ రచనల్ని ముద్రించుకునేవారూ దాదాపు ఈ కోవలోకే వస్తారు. కానీ ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వ్యాప్తితో స్థలకాలపరిమితులే కాక, ప్రమాణాలను నిర్దేశించుకుని పరిష్కరణ బాధ్యత వహించే సంపాదకవర్గం కూడా మటుమాయమై ప్రతి రచయితా, కవీ, కథకుడూ తన 'గోడ'కు తనే యజమానిగా, సంపాదకుడిగా అదనపు బాధ్యతలను మోయవలసివస్తోంది. రచన చేయడానికే తప్ప పాఠకులకు దానిని చేర్చడానికి పట్టే వ్యవధి క్షణాలకు కుదించుకుపోవడం ఒక సానుకూల పరిణామనుకున్నా, స్థలపరి మితులు మాయమైపోయిన స్థితిలో పాఠకుల సహనమే కొలమానంగా పరిమితులను నిర్ణయించుకోవలసిన బాధ్యతా రచనాకారులపైనే పడుతోంది. అంతేకాదు, పత్రికలవంటి మాధ్యమాలు నిర్దేశించిన చట్రంనుంచి రచనలు తప్పుకుని వస్తురూపాలూ, అభివ్యక్తుల పరంగా కొత్తరూపాలు ధరించడమూ జరుగుతోంది. ఆపైన సామాజిక మాధ్యమాలు నిపుణరచయితలతో ప్రారంభించి, అరకొరగా అక్షరజ్ఞానం ఉన్నవారి వరకూ అందరికీ అందుబాటులోకి రావడంతో తమ స్థాయినీ, ప్రత్యేకతనూ నిలుపు కోవడం చేయి తిరిగిన రచనాకారులకు సవాలుగా మారుతోంది. స్థల, కాలనిర్బంధాలకు అతీతంగా తమవైన అద్భుత సృజనశక్తులను చాటుకుంటూ మహాకవులుగా, కథకులుగా, నవలాకారులుగా చిరకీర్తినందుకున్న చరిత్రా అనేకమంది సాహిత్యకారులకుంది కనుక, ఇప్పుడూ అదే జరగడం తథ్యమే కానీ, దానికి ఎంత వ్యవధి పడుతుందన్నదే ప్రశ్న!

## నెతన్యాహూకు అగ్నిపరీక్ష!

బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా ఆదివారంనాటి అధ్యక్ష ఎన్నికల్లో సాధించిన విజయంతో నిండా షాక్‌లో మునిగిపోయిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్... 120 మంది సభ్యులుండే ఇజ్రాయెల్ పార్లమెంటు కెనెసెట్‌కు మంగళవారం జరిగే ఎన్నికల్లో తన ఆప్తమిత్రుడు ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ పరిస్థితి ఏమవుతుందోనని బెంగటిల్లి ఉంటారు. మూడేళ్ల క్రితమైతే నెతన్యాహూ ఓటమి ఖాయమని అందరూ ఘంటాపథంగా చెప్పేవారు. ఎందుకంటే న్యాయసంస్కరణల పేరుతో సుప్రీంకోర్టు అధికారాలకు కోత పెడుతూ ఆయన ప్రభుత్వం 2023లో చట్టం తెచ్చాక దేశంలో ఉద్యమాలు పెల్లుబికాయి. తనపై ఉన్న అవినీతి కేసుల్ని తప్పించుకోవటానికే ఆ చట్టం తెచ్చారని అన్ని వర్గాలూ విరుచుకుపడ్డాయి. న్యాయమూర్తుల నియామకాన్ని ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చు కోవటంతో పాటు... పార్లమెంటు తెచ్చే ఏ చట్టాన్నయినా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించటానికి దానికుండే అధికారాన్ని కూడా ఆ చట్టం రద్దు చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాధారణ మెజారిటీతో పార్లమెంటు తోసిపుచ్చడానికి కూడా అది వీలుకల్పించింది. రెండేళ్ల క్రితం ఈ చట్టాన్ని సుప్రీంకోర్టు 8--7 మెజారిటీతో కొట్టేసింది. పర్యవసానంగా అవినీతి కేసుల కత్తి నెతన్యాహూపై వేలాడుతోంది. 2023 అక్టోబర్‌లో ఉగ్రవాద సంస్థ హమాస్ పలువురు ఇజ్రాయెల్ పౌరుల్ని హతమార్చి, అనేకమందిని కిడ్నాప్ చేశాక పరిస్థితి మారింది. గాజాపై నెతన్యాహూ సైన్యాన్ని నడిపించి వేలాదిమంది పౌరుల్ని ఊచకోత కోయించారు. గ్రామాలకు గ్రామాలు నేలమట్టం అయ్యాయి. తాను తప్ప ఎవరూ దేశాన్ని రక్షించలేరన్న అభిప్రాయం కలగజేయటానికి ఆయన మూడేళ్లుగా ఆ నరమేధాన్ని సాగిస్తూనే ఉన్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా నెతన్యాహూ దేశ రాజకీయాలను శాసిస్తున్నారు. అన్ని సర్వేలూ అధికార కూటమి లేదా విపక్ష కూటమి పూర్తి స్థాయి మెజారిటీ తెచ్చుకునే అవకాశం లేదని చెబుతున్నాయి. ఈ అనిశ్చితి కూడా నెతన్యాహూకే తోడ్పడుతుంది. ఇజ్రాయెల్‌లో మితవాద పక్షాలదే ఎప్పుడూ పైచేయి. అయితే గత ఎన్నికల్లో నెతన్యాహూ నెలకొల్పినలాంటి అతి మితవాద ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేదు. అందరూ దూరంపెట్టిన అతి తీవ్ర మతవాద పక్షాలను అధికారాన్ని నిలుపుకోవటం కోసం, జైలుశిక్ష తప్పించుకోవటం కోసం ఆయన చేరదీశారు. ఆ పక్షాలకు ఉదారవాద విధానాలు ప్రబల శత్రువులు. దౌత్యంకన్నా యుద్ధమే మేలైనదని వారి దృఢవిశ్వాసం. పాలస్తీనా భూభాగాన్ని మొత్తం స్వాధీనం చేసుకుని విశాల ఇజ్రాయెల్ నెలకొల్పటం వారి ధ్యేయం. ఆ సిద్ధాంతాన్ని సాకారం చేసి, దేశంలో తిరుగులేని నేతగా నిలిచిపోవాలని నెతన్యాహూ వాంఛించారు. హమాస్ దాడి ఆయనకు ఈ అవకాశాన్నిచ్చింది. అయితే మూడేళ్లుగా నిరాయుధ గాజా పౌరులపై సాగిస్తున్న ఊచకోత కొంతమేర విజయాన్నిచ్చి నట్టు కనబడ్డా, ప్రతిఘటన మాత్రం చల్లారలేదు. దేశం మొత్తం యుద్ధంలో చిక్కుకుంది. పాలస్తీనా పౌరుల వరకూ ఇజ్రాయెల్‌లో ఎవరొచ్చినా ఒకటే. సిద్ధాంతాలు వేరైనట్టు కనబడినా, ఆ పార్టీలన్నీ పాలస్తీనా స్వతంత్ర ప్రతిపత్తికి వ్యతిరేకం. హమాస్ దాడి, గాజా ఊచకోత అనంతరం ఇజ్రాయెల్ సమాజం మరింత మితవాదంలోకి జారుకుంది. అందుకే విపక్షాలు గాజాకు భిన్నమైన పరిష్కారం చెప్పడంలేదు. న్యాయసంస్కరణలు రద్దు చేస్తామని మాత్రమే అంటున్నాయి. నెతన్యాహూ కోసం ట్రంప్ తన వంతుగా సాయం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఓటేయటానికి అమెరికాలో స్థిరపడిన ఇజ్రాయెలీ పౌరులు మందలుగా పోవటం ఆయన చలవే. అటు బ్రెజిల్‌లో లూలా ఓటమికి ప్రయత్నించినట్టే ఇక్కడా చేతనైనంత చేస్తున్నారు. కానీ జైలుశిక్ష అనుభవిస్తున్న బోల్సొనారో కుమారుడు ఫ్లేవియో ఓటమి పాలు కాకతప్పలేదు. ఇప్పుడు నెతన్యాహూ భవితవ్యం ఏమిటన్న ఉత్కంఠ అందరిలో ఉంది. నెతన్యాహూ ఏలుబడిలో ఇజ్రాయెల్ తెంపరితనం పెరిగింది. అది మిత్రుల సలహాలను కూడా బేఖాతరు చేస్తుందనీ, తమకు వీసమెత్తు విలువీయదనీ పాశ్చాత్య దేశాల ప్రభుత్వాలు భావిస్తున్నాయి. నెతన్యాహూ చిత్తుగా ఓడిపోవాలని ఆ దేశాల జనం కూడా కోరుకుంటున్నారు. దారీతెన్నూ లేని ఈ నిరంతర యుద్ధం అంతిమంగా దేశ భవిష్యత్తుకు చేటు తెస్తుందని ఇజ్రాయెల్ పౌరులు గ్రహిస్తారా లేదా అన్నది ఈ ఎన్నికల ఫలితాలు తేలుస్తాయి.

# ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

-- జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**ఉప్పల్, అక్టోబర్ 26 ( మన మీ వార్త):**

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిష్కరించి, మెరుగైన నీటి సరఫరా అందించేందుకు జలమండలి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, పైప్‌లైన్ లీకేజీలు, కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు, పెండింగ్ పనుల పురోగతిపై జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు, నీటి సరఫరాలో అంతరాయాలు, డ్రైనేజీ సమస్యలను సమీక్షించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని స్పష్టం చేశారు.అలాగే, పెండింగ్‌లో ఉన్న



జలమండలి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల తీవ్రతను అంచనా వేయాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, డ్రైనేజీ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా తాగునీరు,



డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ కుమార్, మాజీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వరరావు, సాయి జన్ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు అన్య బాలకృష్ణ మాస శేఖర్ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం

----టస్కా చిల్కానగర్ శాఖకు సహకారం అందిస్తాం: ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్

**చిల్కానగర్, అక్టోబర్ 26 ( మన మీ వార్త):**

చిల్కానగర్ డివిజన్‌లో వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టస్కా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న డే కేర్ సెంటర్‌కు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ఉప్పల్ జోన్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. టస్కా చిల్కానగర్ శాఖకు ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయ సహకారాల కోసం కృషి చేస్తామని తెలిపారు.సోమవారం టస్కా చిల్కానగర్ శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా చిల్కానగర్ శాఖ ఏర్పాటుకు సంబంధించిన నియామక పత్రాలు, ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను ఆయనకు అందజేశారు.చిల్కానగర్ ప్రాంతంలోని వయోవృద్ధులు ప్రశాంతమైన,



ఆహ్లాదకరమైన వాతావరణంలో సమయం గడిపేందుకు అవసరమైన సౌకర్యాలతో కూడిన డే కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతినిధి బృందం కోరింది. ఈ కేంద్రం నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్, వయోవృద్ధుల సంక్షేమానికి టస్కా చేస్తున్న కృషిని అభినందించారు. డే కేర్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి, ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం టస్కా చిల్కానగర్ శాఖ ప్రతినిధులు డిప్యూటీ కమిషనర్ ఆనంద్ కుమార్‌ను ఘనంగా సన్మానించి, వయోవృద్ధుల సంక్షేమానికి సహకరిస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాఖ అధ్యక్షుడు బొమ్మగాని దాస్ గౌడ్ మాట్లాడుతూ, చిల్కానగర్ ప్రాంతంలోని సీనియర్ సిటిజన్లకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతోపాటు, వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడేలా డే కేర్ సెంటర్‌ను అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వయోవృద్ధులు ఒంటరితనాన్ని అధిగమించి, తోటి వారితో కలిసి ఆనందంగా గడిపేందుకు ఇటువంటి కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టస్కా చిల్కానగర్ శాఖ ప్రధాన కార్యదర్శి బోడ విద్యాసాగర్, సలహాదారులు పెండెం నాగార్జున, రామ్ చర్ల బలరాం, ఉపాధ్యక్షుడు దేవల్ల పురుషోత్తం, కార్యవర్గ సభ్యులు దండు అంజయ్య, సుధాకర్ రెడ్డి, మైల ఐలయ్య, కృష్ణ, మహమ్మద్ తాహిర్, శ్రీరామ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజ్యాధికారమే లక్ష్యం -- రవి

**భూపాలపల్లి అక్టోబర్ 26 మీ వార్త**

ం మొగుళ్లపల్లి మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) జెండా గద్దెను జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలోని ప్రతి గ్రామంలో టీఆర్‌పీ జెండా ఎగురవేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ రాజ్యాధికారం సాధించే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని అన్నారు. బహుజన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఆధిపత్య రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో టీఆర్‌పీ జెండా గద్దెలు ఏర్పాటు చేసి, గ్రామ కమిటీలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఐక్యంగా ముందుకు సాగి, టీఆర్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సాధన కోసం కృషి



టిఆర్పి జెండా గద్దెను ఆవిష్కరించిన రవి పటేల్

చేయాలని పిలుపునిచ్చారు.
తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పాదయాత్ర భూపాలపల్లి జిల్లాకు చేరుకునే సమయానికి ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి, జెండా గద్దెలను నిర్మించి, పాదయాత్రకు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంటామని రవి పటేల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా బహుజనులను ఐక్యం చేసి, పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. బహుజనులకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం, రాజ్యాధికారం లభించే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, పింగిడి శంకరయ్య, జినుకల శ్రీను, మామిడి శ్రీకాంత్, సామల చంద్రశేఖర్, మడే సంతోష్, వైద్య లక్ష్మణ్, మొగుళ్లపల్లి మండల నాయకులు గుణికంటి విష్ణు, ఇటుకల ప్రకాష్, రాజేందర్, లక్ష్మణ్, ఇటుకల రాధిక, రవికుమార్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాంబే కాలనీలో కలుషిత నీటి సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన

- సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..
జలమండలి అధికారులకు ఈడీ ఆదేశాలు

**పటాన్‌చెరు, అక్టోబర్ 26, మీ వార్త ప్రతినిధి:**

మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి విజ్ఞప్తి మేరకు పరిస్థితిని పరిశీలిస్తున్న అధికారులు.. భారతీనగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీలో గత వారం రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి విజ్ఞప్తి మేరకు చేపట్టిన ఈ పర్యటనలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాంబే కాలనీలో ఇంటింటికీ వెళ్లి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలించిన అధికారులు, కలుషిత నీటికి గల కారణాలను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బీడీఎల్ అపార్ట్‌మెంట్ సమీపంలో డ్రైనేజీ నీరు తాగునీటి పైప్‌లైన్‌లో కలుస్తున్న ప్రదేశాన్ని గుర్తించినట్లు తెలిపారు.అనంతరం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని పాత రామచంద్రాపురంలో జరుగుతున్న రెండు నీటి మరమ్మతు పనులను, వాసవి నగర్ కాలనీలో నెలకొన్న యూజీడీ





(అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) సమస్యను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి ఈడీ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన కలుషిత నీటి సమస్యపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. తాగునీటి పైప్‌లైన్‌లో డ్రైనేజీ నీరు కలవడానికి కారణమైన లోపాన్ని సరిచేసి, కాలనీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని కోరారు. అలాగే నీటి సరఫరా మరమ్మతులు, యూజీడీ సమస్యలను కూడా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో జలమండలి డీజీఎం శివకుమార్, ఏఈ ధనుంజయ్, నాయక్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి, పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంధి బెన్సన్ రాజు

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

సేవాదళ్ కాంగ్రెస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సంధి బెన్సన్ రాజు ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా సంధి బెన్సన్ రాజు సోమవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బెన్సన్ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన పిసిసి మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర సేవాదళ్ ఇంచార్జ్ యూసఫ్ జాహీకి, అలాగే రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్రికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నా నియామకానికి ప్రత్యేక కృషిచేసిన బోధన్ శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇందూరు నుంచి శబరిమలకు పాదయాత్ర దైవనిర్ణయం

**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

శబరిమలకు పాదయాత్రగా వెళ్లడం అనేది దైవ నిర్ణయం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఇందూరు శ్రీధర్మశాస్త్ర పాదయాత్రను సోమవారం నగరంలోని అయ్యప్ప ఆలయంలో ప్రారంభించారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహా పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములందరికి ఎటువంటి ఆటంకాలు కలుగకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మొత్తం 40 మంది స్వాములు సుమారు 45 రోజులపాటు పాదయాత్రగా శబరిమల చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైందని, మాలాధారనతో పాదయాత్రగా వెళ్లడమనేది మరింత కఠినమైందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, గుండయ్య గురుస్వామి, ఆగమయ్య గురుస్వామి, పాదయాత్ర స్వాములు పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీలో చేరిక

**చిట్యాల అక్టోబర్ 26 మీవార్త**

టేకుమట్ల మండలంలోని అంకుశాపూర్ గ్రామంలోని నవ చైతన్య యూత్ గ్రామ మాజీ అధ్యక్షుడు గుర్రపు శంకర్ గౌడ్ ను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ చేరిక టేకుపట్ల మండల ప్రజల సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించడాని ఉపయోగపడుతుందని అన్నారు శంకర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సిపిఐ ఎంఎల్ రాజకీయాలు నచ్చి పార్టీలోచేరుతున్నాను పార్టీ రాజ్యాంగానికి కట్టుబడి పార్టీ ఇచ్చే పిలుపులకు కార్యక్రమాలకు ఆందోళనలో ప్రచారంలో పాల్గొంటానని అన్నారు



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..



**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన నగరం నిజామాబాద్ లోని మూడో టౌన్? పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.

**దుబ్బా అరుంధతి నగర్ లో..**

పోలీసులు తెలిపిన ప్రకారం.. నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బా అరుంధతి నగర్ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14,100 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 2 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా సమ్మక్క--సారలమ్మకు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (26):**

పౌర్ణమిని పురస్కరించుకుని మండల పరిధిలోని చిన్న గొట్టిముక్క గ్రామం చాకరిమెట్ల అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క--సారలమ్మ గద్దెల వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు శశికళ, నరసింహులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.పౌర్ణమి సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు.



## నవాబ్‌పేటలో ఘర్షణపై డీఎస్పీ విచారణ

- ఇరు వర్గాలు సామరస్యంగా ఉండాలి.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు సూచన



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (26):

మండల పరిధిలోని నవాబ్‌పేట గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా డప్పుల విషయంలో దళితులపై దాడి చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసిన పోలీసులు.ఈ ఘటనకు సంబంధించి సోమవారం డీఎస్పీ నరేందర్‌గౌడ్ గ్రామంలో విచారణ చేపట్టారు. గ్రామంలో చోటుచేసుకున్న ఘర్షణకు దారితీసిన పరిస్థితులపై ఇరు వర్గాల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని సూచించారు. చిన్న చిన్న వివాదాలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు అందరూ సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని ఇరు వర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుకర్‌రెడ్డి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్--1 అధికారులకు జీడబ్ల్యూఎంసీలో శిక్షణ పూర్తి

- కమిషనర్ టీ. వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

2025 గ్రూప్--1 పరీక్షల ద్వారా అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్లుగా ఉద్యోగాలు పొందిన తోట సోని, జి. రాహుల్‌లు ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రధాన







కార్యాలయంలో మూడు రోజుల పాటు వివిధ విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నారు.
ఈ శిక్షణలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ విభాగాల పనితీరు, పరిపాలనా విధానాలు, కార్యాలయ నిర్వహణ, పట్టణ స్థానిక సంస్థల విధులు, బాధ్యతలపై అవగాహన పొందారు. పట్టణాభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు అందించే పౌర సేవలు, వివిధ విభాగాల సమన్వయం తదితర అంశాలను తెలుసుకున్నారు. శిక్షణ అనంతరం సోమవారం జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టీ. వెంకన్నను ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కమిషనర్ అభినందించారు. శిక్షణ ద్వారా మున్సిపల్ పరిపాలన, వివిధ విభాగాల పనితీరుపై అవగాహన పొందడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## మంచినీటి సరఫరాలో నిర్లక్ష్యం సహించం - జనసేన నేత ఎంగల సతీష్





జవహర్ నగర్, అక్టోబర్ 26: (వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ పరిధిలోని ముత్తుస్వామి కాలనీలో మంచినీటి సరఫరా మెయిన్ వాల్ లీకేజీతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జవహర్ నగర్ జనసేన సీనియర్ నాయకులు ఎంగల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి సరఫరా విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.
ముత్తుస్వామి కాలనీలో మెయిన్ వాల్ లీకేజీ కారణంగా విలువైన మంచినీరు వృథాగా పోతుండటంతో పాటు, రోడ్లపైకి నీరు వరదలా పారుతూ స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. పలుమార్లు సమస్య తెలియని సిబ్బందితో తాత్కాలికంగా రిపేరు చేయించి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి మంచినీరు వృథా కాకుండా చూడాలని, రోడ్లపైకి వస్తున్న నీటి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ సోమవారం మంచినీటి సరఫరా అధికారికి జనసేన నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మధుసూదన్, అనిల్, బానుప్రసాద్, సింహాచలం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు : డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 26, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

ఎల్ నినోపై ప్రతిపక్షాల చెప్తున్న మాటలను నమ్మవద్దని డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ నగరంలోని కాంగ్రెస్? పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణతో కలిసి విలేకరులతో మాట్లాడారు.

**గత రెండేళ్లలో పుష్కలంగా వర్షాలు..**

నగేష్ రెడ్డి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో రెండేళ్లు పుష్కలంగా వర్షాలు కురిశాయన్నారు. దీంతోపాటే నాణ్యమైన కరెంట్? సైతం ఇచ్చామన్నారు. దురదృష్టవశాత్తు ఈ ఏడాది ఎల్?నినో ప్రభావం వల్ల వర్షాల్లేవన్నారు. ప్రపంచంలోని 110 దేశాలతో పాటు, మన దేశం, మన రాష్ట్రం కూడా ఎల్?నినో ప్రభావానికి గురైందని వివరించారు. దీనిని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అని అనడం వారి అవివేకాన్ని తెలియజేస్తుందన్నారు.

**విద్యుత్ వినియోగం పెరిగింది**

ఈ ఏడాది పడిన వర్షాలతో నిజాంసాగర్?లో 10టీఎంసీ నీటి నిల్వతో అదేవిధంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు తో 40టీఎంసీలతో రైతులకు కొంత ఊరట కలిగిందన్నారు. రాష్ట్రంలో గతంలో విద్యుత్ వినియోగం 13వేల మెగావాట్లు ఉంటే.. ఈ ఏడాది సుమారు 20వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఆనాడు కరోనా యావత్?ప్రపంచాన్ని చుట్టుముట్టిందని.. ఆ సమయంలో బీఆర్?ఎస్? ప్రభుత్వానికి కాంగ్రెస్? పూర్తి మద్దతిచ్చామని నగేష్? రెడ్డి పేర్కొన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ కరోనాకు పారసిటమోల్? వేసుకుంటే సరిపోతుందని చెప్పడంతో అనేకమంది ఇళ్ల నుంచి బయటకు వచ్చి ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ఎల్?నినో వల్ల వర్షాలు పడకపోతే హరీష్?రావ్, కేటిఆర్ రేవంత్ రెడ్డి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని స్పష్టం చేశారు.



కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్, రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, మేయర్ ఉమారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణ, జిల్లా ఎస్?టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కౌడప్ శరత్, గాదారి గోపి, రత్నాకర్ గౌడ్, జిల్లా పార్టీ కోశాధికారి భక్త వత్సలం, బాల నర్సయ్య, రాజా నరేందర్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య

చిట్యాల అక్టోబర్ 26 మీ వార్త

ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు తో కలిసి విలేకరులతో కిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పరిపాలనలో ఇందిరమ్మ రాజ్యంలో ఈ రాష్ట్రం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నది ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని ఆరు గ్యారంటీలను అమలుపరుస్తూ రైతు రుణమాఫీ ,రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు ,రెండు వందల యూనిట్ల కరెంట్ ఫ్రీ వ్యవసాయానికి కరెంటు ఫ్రీ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,రేషన్ కార్డుల పంపిణీ ,మహిళలకు మహిళా సంఘాలకు బస్సులకొనుగోలు ,మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు మహిళలకు వడ్డీ లేని రుణాలు, నిరుద్యోగ యువత యువకులకు 70000 ఉద్యోగాలు ,అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పరుస్తూ రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దూసుకుపోతున్నారు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో చిట్యాల మండలంలో అభివృద్ధి చేసినటువంటి పనులు ఈజీఎస్ పథకం కింద 300 కోట్లతో అభివృద్ధి పనులు అందుకు తండా ,వెంచరామి రోడ్డు పనులకు 6 కోట్లు ఈ మండలానికి 400 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారు ఒడితల,చల్లగరిగా,నైన్ పాకలో సిసి రోడ్లు మరియు నేరేడు పల్లి వంతెన పునర్ నిర్మాణానికి రెండున్నర కోట్లు మంజూరు చేయించి రవాణా సౌకర్యాన్ని ప్రజలకు కల్పించ్చారు దీని ద్వారా భూపాలపల్లి చిట్యాల మండలానికి రాకపోకలు అతి దగ్గరగా ప్రజలకు సౌకర్యార్థంగా ఉన్నాయి నాపాక దేవాలయానికి అభివృద్ధి కోసం రెండు కోట్లు మంజూరు చేయించారు కస్తూర్బ మోడల్ స్కూల్ వెలుగు ఆశ్రమ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు భవనాల పునర్నిర్మాణ పనులకు ఒక్కో స్కూలుకు 20 నుంచి 30 లక్షల రూపాయలు మంజూరు చేయించి విద్యార్థిని ,విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పించారు.. చిట్యాల చల్లగరిగా వాకర్స్ క్రీడాకారులకు ఓపెన్ జిమ్ము మంజూరు చేశారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు కొత్తగా విపో బిల్డింగ్స్, అంగన్వాడి బిల్డింగ్స్ మంజూరు చేయడం





ఇలా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల - అంకుషాపూర్ వాగు ఒడ్డు వరకు స్మశాన వాటిక రోడ్డు 70 లక్షలను మంజూరు చేసి మండల కేంద్ర ప్రజల చిరకాల వాంఛను తీర్చినారు సంక్షేమ కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు అభినందలు తెలియజేస్తున్నారు. పార్టీలకతీతంగా కులమతాలకు అన్ని వర్గాల సంక్షేమమే తన ధ్యేయమని పేద ప్రజల కష్టసుఖాలు తన వృత్తి వ్యాపారంగా ఎంచుకొని అభివృద్ధి పథంలో అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నటువంటి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు మండలంలోని ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలియజేస్తూ రానున్న రోజులలో ప్రజలకు అవసరమున్న అనేక సంక్షేమ పథకాలను కార్యాచరణ చేపట్టి ఈ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుటకు ఎమ్మెల్యే కృషితో వారి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని వారు తెలిపారు

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, మండల సీనియర్ నాయకులు గౌడ సంఘం మండల అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ,సీనియర్ నాయకులు చిలుముల రాజమౌళి, గుర్రం నరసయ్య, గుర్రపు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ భగలాముఖి మహా మంత్రానుష్టాన మహా యజ్ఞం

- యజ్ఞంలో పాల్గొన్న 216 మంది దంపతులు
- భారీగా తరలివచ్చిన భక్తులు.. పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (26):

మండల కేంద్రమైన శివ్వంపేటలోని శక్తిపీఠం శ్రీ బగలాముఖి ఆలయంలో ఆదివారం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ 108 కుండాత్మక శ్రీ బగలాముఖి మహా యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహా యజ్ఞంలో 216 మంది దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. లోక కల్యాణం, శాంతి



కోసం సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని,సర్వజనులకు శాంతి,సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఈ మహా మంత్రానుష్టాన యజ్ఞాన్ని నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాల నడుమ యజ్ఞం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది.యజ్ఞంలో పాల్గొన్న దంపతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహం అందరికీ కలగాలని ప్రార్థించారు. మహా యజ్ఞాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.శ్రీ బగలాముఖి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, ఆలయ భూదాత స్వరూప రమేష్ గుప్తా,ఆలయ ట్రస్ట్ సభ్యుడు,మాజీ జెడ్పీటీసీ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ హరికృష్ణ,సర్పంచ్ వెంకటేశ్వర్‌తో పాటు పలువురు ప్రముఖులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కీర్తి రెడ్డి పరామర్శ

చిట్యాల అక్టోబర్ 26 మీ వార్త



టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బాల్ల కొమురయ్య ఇటీవల మృతి చెందాడు విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి సోమవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం సోమనపల్లి గ్రామానికి చెందిన అబ్బెంగల లస్మయ్య మృతి చెందాడు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులను కోల్పోవడం ఎంతో బాధాకరమని, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి .భూత అధ్యక్షులు మంద వెంకటేష్. రమేష్ .మండల నాయకులు రాజు కుమార్. తదితరులు పాల్గొన్నారు



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## ములుగు జిల్లా.ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

- జిల్లా కలెక్టర్ బోర్ఫడే హేమంత్ సహదేవరావు.

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఫడే హేమంత్ సహదేవరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుపై తీసుకున్న చర్యలను సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 28 దరఖాస్తులు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 9, ఇందిరమ్మ ఇళ్లకు 2, పింఛన్లకు 3, ఇతర సమస్యలకు సంబంధించి 14 దరఖాస్తులు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి రవి కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం లో అలసత్వం వీడండి : బల్దియా కమిషనర్ వెంకన్న

- ప్రజావాణిలో 113 దరఖాస్తుల స్వీకరణ.....

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





జి డబ్ల్యూ ఎం సి,26 అక్టోబర్ 2026 : ప్రజల సమస్యల పరిష్కారం లో అలసత్వాన్ని వీడాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదుల సంబంధ దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావానికి అనుగుణంగా సంబంధిత విభాగాలకు బదలాయించారు. గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన వినతుల పరిష్కార స్థితిగతులను కమిషనర్ విభాగాల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం చోటుచేసుకుంటే సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రతి పౌర సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల వివరాలు:
టౌన్ ప్లానింగ్ -- 39
ఇంజినీరింగ్ -- 48
ఆరోగ్యం, పారిశుద్ధ్యం -- 15
రెవెన్యూ -- 10
హార్టికల్చర్ -- 01
మొత్తం 113 దరఖాస్తులు

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లాలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులపై విచారణను పూర్తి చేసి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న వారికి నిర్ణీత గడువులోగా విచారణ నిర్వహించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1,94,399 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, 1,94,395 నోటీసులు జనరేట్ అయ్యాయి. వీటిలో 1,92,703 నోటీసులు సంబంధిత వ్యక్తులకు అందజేయగా, మరో 1,692 నోటీసులు అందజేయాల్సి ఉంది. మొత్తం 1,92,775 విచారణలు పూర్తయ్యాయి. మరో 1,620 విచారణలకు సంబంధించిన తేదీలు గడువు దాటినట్లు నివేదికలో నమోదైంది.నియోజకవర్గాల వారీగా పరిశీలిస్తే నర్సంపేటలో 51,880 నోటీసులు జనరేట్ కాగా, 51,878 నోటీసులు అందజేశారు. వరంగల్ తూర్పులో 75,753 నోటీసులు జనరేట్ కాగా, 74,061 నోటీసులు అందజేశారు. వర్ధన్నపేటలో 66,764 నోటీసులు జనరేట్ చేసి, అన్నింటినీ అందజేశారు. అధికారుల స్థాయిలో 29,166 కేసులు వెరిఫై కాగా, 11 కేసులు ఇంకా వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. 2,178 కేసులు తుది పరిష్కారానికి అనర్హమైనవిగా గుర్తించినట్లు నివేదికలో పేర్కొన్నారు. నోటీసులపై విచారణ, ధ్రువీకరణ, తుది ప్రచురణకు సంబంధించిన ప్రక్రియలను నిర్దేశిత నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

# హన్మకొండ ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ తో పాటు ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలన్నారు. ఆ యా శాఖలకు సంబంధించిన ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉండకుండా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 303 అర్జీలు అందాయి.

ఇందులో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో 150 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 16, ఎంపీడీవో కార్యాలయాల్లో 137 అర్జీలను అధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రతి శాఖలోని ఉద్యోగులకు మీప్రమాణం (వీవపూత్తుఝఖుఖుఎ) యాప్ ద్వారా ముఖ గుర్తింపు ఆధారిత హాజరు వ్యవస్థను అమలు చేయాలన్నారు. ఈ వ్యవస్థలో ఉద్యోగులు కార్యాలయ పరిధిలో మొబైల్ ద్వారా రోజువారీ హాజరు నమోదు చేయాలన్నారు.

జిల్లాకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన ప్రతి ఉద్యోగి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు.

జిల్లాలోని పలు గ్రామాలలో భూముల రీ సర్వే జరుగుతుందని, సాగునీటి పారుదల, పంచాయతీరాజ్, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన భూముల రికార్డులు, వివరాలతో సంబంధిత శాఖల అధికారులు రీసర్వే ద్వారా ధ్రువీకరణ చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హనుమకొండ రామాయణ కావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు రామాయణం మహా కావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామాయణ కావ్య కర్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ ఎన్. రవి, తదితరులు పూలమాలవేశారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి మార్గంలో ముందుకు నడవాలని సూచించారు. మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదు అని మన సంస్కృతి, ధర్మానికి మూలాలకు వెలుగునిచ్చిన మార్గదర్శి అని తెలిపారు. మహర్షి వాల్మీకి చూపిన ధర్మ మార్గంలో నడవడం, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి.

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



నవంబర్ 6వ తేదీలోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరిష్.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితాను 01.11.2026 అర్హత తేదీగా నిర్ణయించి నూతనంగా రూపొందిస్తున్న నేపథ్యంలో, జిల్లాలోని అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి స్నేహ శబరిష్ కోరారు.

ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాలని, పాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా లెటర్ వ్రాసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 01.11.2023 నాటికి కనీసం మూడు సంవత్సరాల ముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసిన వారు పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు.

అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా 06.11.2026 (శుక్రవారం) లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో https://ceotelangana.nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు ఫారం-18తో పాటు డిగ్రీ సర్టిఫికెట్ స్వీయ ధ్రువీకరణ ప్రతిని, గెజిటెడ్ అధికారి ధ్రువీకరణతో సంబంధిత సహాయ ఓటరు నమోదు అధికారి లేదా నియమిత అధికారులకు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యుల్లో అర్హులైన పట్టభద్రులను కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని కలెక్టర్ సూచించారు.

ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు కావడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఓటర్ల జాబితా ముసాయిదా, తదుపరి ప్రక్రియ అనంతరం తుది ఓటర్ల జాబితాను 30.12.2026న ప్రచురించనున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాలో తమ పేరు నమోదు అయ్యేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు అమోఘం: ఏసీపీ మాధవి

## హుజూరాబాద్ లో వైభవంగా భారీ సైకిల్ ర్యాలీ

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 26







కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజా రక్షణ సమాజ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని హుజూరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి పేర్కొన్నారు పోలీసులు అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవాలను పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణంలో పోలీస్ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సువాసిని జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ రంగాపూర్ గ్రామం మీదుగా తిరిగి పట్టణ పోలీస్ స్టేషన్ కు చేరుకుంది ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ సమాజ రక్షణ ధ్యేయంగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగనిరతి చిరస్మరణీయమని కొనియాడారు.. ప్రజల భద్రత కోసం శ్రమించే పోలీసులు సేవలు వెలకట్టలేనివని అమరులైన పోలీస్ కుటుంబాలకు ప్రభుత్వం సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో.. టౌన్ సిఐ కరుణాకర్ రూరల్ సిఐ శ్రీనివాస్ జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ రూరల్ సిఐ వెంకట్ గౌడ్ ఎస్సైలు రవి శేఖర్ రెడ్డి తిరుపతి స్వాతి క్రాంతి ఎస్ఐ కమల మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

- స్వేచ్ఛా రథంను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**





వెట్టిచాకిరీ నిర్మూలనకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే రిటైర్డ్ ఐపీఎస్ కె.ఆర్నాగరాజు పేర్కొన్నారు. వెట్టిచాకిరీకి గురైన కార్మికులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా, సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రాజం,గ్రంథాల చైర్మన్ మీసాల ప్రకాశ్ గార్లు చే మీ పని,మీ జీవితం,మీ స్వేచ్ఛ అనే గోడపత్రికను ఆవిష్కరించి , వెట్టి చాకిరి పై అవేర్నెస్ కల్పించేందుకు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధన్న పేట ఎమ్మెల్యే రిటైర్డ్ ఐపీఎస్ కె.ఆర్.నాగరాజు గారు మాట్లాడుతూ వెట్టిచాకిరీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఘటనలను గుర్తించడంలో ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధితులను సకాలంలో గుర్తించి రక్షణ, పునరావాసం, అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడైనా వెట్టిచాకిరీ జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని వారిని అరికట్టుటకు అవగాహన కల్పించాలని తెలిపారు.

అడ్వాన్స్‌లు, అప్పులు, వేతనాలు నిలిపివేయడం, బెదిరింపులు, బలవంతం, మోసం వంటి పద్ధతుల ద్వారా కార్మికులను పనిలో బంధించే పరిస్థితులు ఏర్పడవచ్చని, అలాంటి పరిస్థితులను గమనించి లేబర్స్ కు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

కొన్నిసార్లు బాధితులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించలేకపోవడం, హక్కులపై అవగాహన లేకపోవడం, యజమానుల నుంచి ప్రతీకార చర్యలు ఎదురవుతాయనే భయంతో ఫిర్యాదు చేయకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం లేనిదని, ఇట్టి వెట్టి చాకిరి పనుల వర్కర్స్ కు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులు ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న బాండెడ్ లేబర్ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 080-69434343 గురించి విస్తృతంగా ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం మన్నారు. వెట్టిచాకిరీ అనేది కార్మికుల స్వేచ్ఛను హరించి, వారి హక్కులను కాలరాసే తీవ్రమైన దోపిడీ అని పేర్కొన్నారు. స్వేచ్ఛా రథం వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు, ముఖ్యంగా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

వెట్టిచాకిరీని ఎలా గుర్తించాలి, ఎక్కడ ఫిర్యాదు చేయాలి, బాధితులకు ఎలాంటి ప్రభుత్వ సహాయం అందుబాటులో ఉంది అనే అంశాలను ప్రచార రథం ద్వారా వివరించనున్నారని పేర్కొన్నారు.

వెట్టిచాకిరీ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు, కార్మికులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, వరంగల్ భార్గవ్ ప్రభుత్వ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీకి గురైన వ్యక్తులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం తమ బాధ్యతగా నిర్వర్తిస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కార్మిక శాఖ, పోలీసు శాఖ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU), జిల్లా న్యాయ సేవల సంస్థ (DLSA), మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు భాగస్వాములయ్యారు. సమాచార, పౌర సంబంధాల శాఖ (DIPR), మీడియా అకాడమీ సహకారంతో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నమని లేబర్ ఆఫీసర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి







- వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో వర్ధన్నపేట శాసనసభ్యులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట రాజం, గ్రంథాల చైర్మన్ మీసాల ప్రకాశ్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు పుష్పలత,కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొని వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని వర్ధన్నపేట శాసనసభ్యులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు రాబోయే తరానికి వారి జీవిత చరిత్రను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మంచి తరుణం అన్నారు.

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవ జీవితానికి మార్గదర్శకమని, అందులోని నీతి, ధర్మం, సత్యం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని అన్నారు. వాల్మీకి మహర్షి ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ, ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జీవితం మనందరికీ ఆదర్శప్రాయుడు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రామాయణ మహాకావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి జీవితం మనందరికీ ఆదర్శప్రాయుడు అని పేర్కొన్నాడు. మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన బోధనలను మన జీవితాల్లో ఆచరించాలి. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలి. మహర్షి వాల్మీకి ఆశయాలను భావితరాలకు అందిస్తూ, సమానత్వం, సామాజిక ఐక్యతతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలన్నారు.

**వాల్మీకి మహర్షి బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకం: మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట రాజం**

వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచనలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని మేయర్ కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట రాజం అన్నారు. వాల్మీకి మహర్షి చూపిన మార్గంలో నడుస్తూ, సమాజంలో సద్గుణాలు, నైతిక విలువలు, సమానత్వ భావనను పెంపొందించుకోవాలని సూచించారు.

**రామాయణంలోని విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి:** గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తరతరాలకు మార్గదర్శకమని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ అన్నారు. మహనీయుల జీవిత చరిత్రలు, రచనలను చదవడం ద్వారా యువతలో మంచి ఆలోచనలు, నైతిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 153 అర్జీలు స్వీకరణ

- అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 153 అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 55, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 24, డీఆర్‌డీఏకు 8, హౌసింగ్ శాఖకు 11 అర్జీలు రాగా, ఇతర శాఖలకు సంబంధించి మరో 55 అర్జీలు అందాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారులకు



ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు వృద్ధులు తమ సమస్యల పరిష్కారం కోసం అధిక సంఖ్యలో అర్జీలు సమర్పించారు. వృద్ధులకు సంబంధించిన అర్జీలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చిన ఓ వృద్ధుడి పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మానవత్వంతో స్పందించారు. ఆ వృద్ధుడికి టీషర్ట్, జూట్ బ్యాగ్ అందించి తన ఆప్యాయతను చాటుకున్నారు. కలెక్టర్ చూపిన మానవత్వానికి వృద్ధుడు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో వృద్ధుడి సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారికి అర్జీని ఎండార్స్ చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని, అధికారులు అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ వసంత, హౌసింగ్ పీడీ విష్ణు వర్ధన్ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి

- హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**హబ్సిగూడ, అక్టోబర్ 26 ( మనం ఈ వార్త):**



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీన నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి, చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కోరారు.

## కానిస్టేబుల్ గాజుల సౌమ్యకు ఘన నివాళి






**(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 26, ( నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

విధి నిర్వహణలో అసాధారణ సాహసం ప్రదర్శించి ప్రాణాలర్పించిన దివంగత ప్రొహిబిషన్ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య త్యాగాన్ని స్మరిస్తూ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్ళర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్ మెంట్) డైరెక్టర్ ఆదేశాల మేరకు స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక స్మారక జ్ఞాపికను (గౌరవ పురస్కారం) నిజామాబాద్ డీపీఈవో కార్యాలయంలో ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు శాఖాపరంగా ఘనంగా అందజేశారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కె.జి. నందగోపాల్ అధ్యక్షతన సోమవారం జరిగిన సంస్మరణ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది యూనిఫాంలో హాజరై సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీపీఈవో కె.జి.నందగోపాల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో కుమారి గాజుల సౌమ్య కనబరిచిన తెగువ,త్యాగం శాఖలోని ప్రతి ఒక్కరికీ నిరంతరం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జిల్లా పరిధిలో ఎక్సైజ్ నేరాలను మూలాల నుంచి సమూలంగా నిర్మూలించడానికి అధికారులు, సిబ్బంది పూర్తి అంకితభావంతో పనిచేయడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. అమరురాలైన సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖతో పాటు ప్రభుత్వం అన్ని వేళలా సంపూర్ణ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సత్వర తోడ్పాటు అందించినందుకు గాను ముఖ్యమంత్రికి, ఎక్సైజ్ శాఖ మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ/ఎక్సైజ్),ఎక్సైజ్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి, తెలంగాణ ప్రభుత్వానికి శాఖ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ నర్సయ్య, నిజామాబాద్ ట్రైనీ ఏఈఎస్ గాయత్రి, ఎస్ హెచ్ఓ సరిత, బోధన్ ఎస్ హెచ్ ఓ భాస్కర్ రావు, భీమ్‌గల్ ఎస్హెచ్ఓ చంద్రమోహన్, నిజామాబాద్ ఎస్సై సంజీవ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే హెచ్‌సీ ఈసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్, జోనల్ అధ్యక్షుడు పవార్ కైలాష్, జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్, టీఎన్జీవోస్ ఎక్సైజ్ సెంట్రల్ ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, ఇతర కానిస్టేబుల్ యూనియన్ నాయకులు, కార్యాలయ సూపరింటెండెంట్, మినిస్టీరియల్ సిబ్బంది, జిల్లా ఎగ్జిక్యూటివ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా తన్నీరు శ్రీకాంత్

- రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్
- పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని వెల్లడి

**పటాన్ చేరు అక్టోబర్ 26 మీ వార్త ప్రతినిధి:**



అమీన్‌పూర్: బీజేపీ ఎండోమెంట్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా అమీన్‌పూర్‌కు చెందిన తన్నీరు శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనకు కీలక బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, ఎండోమెంట్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాష్, కో కన్వీనర్ నిరంజన్ దేశాయ్‌లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఎండోమెంట్ సెల్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆలయాల అభివృద్ధి, ధార్మిక విలువల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన నాయకులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు.

## మహబూబాబాద్ జిల్లాలోని రైస్ మిల్లర్లతో మరియు డిఫాల్ట్ మిల్లర్లతో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఖ. అనిల్ కుమార్, సమావేశం

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



ఇట్టి సమావేశములో రైస్ మిల్లురకు CMR బియ్యం రాబట్టుకోవడానికి మిల్లుల వారిగా రోజువారి లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. డిఫాల్ట్ మిల్లర్లనుండి 45 రోజులలో CMR బకాయిలు చెల్లించాలి అని ఆదేశించడం జరిగింది. ఇట్టి సమావేశములో జిల్లా పౌరసరఫరా అధికారి జీ. రమేష్ గారు, జిల్లా పౌర సరఫరా మేనేజర్ G.మనోజ్ కుమార్, మరియు డిప్యూటీ తహశీల్దార్ (పౌరసరఫరాలు) పాల్గొనడం జరిగింది.జిల్లా పౌర సరఫరా అధికారి, మహబూబాబాద్.

## కాసిపేట మోడల్ స్కూల్‌లో సైన్స్ అవగాహన కార్యక్రమం

కాసిపేట, అక్టోబర్ 26 ;(మన మీ వార్త మండల ప్రతినిధి)



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు, విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి కలిగించేందుకు కాసిపేట పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో జిల్లా సంచార వైజ్ఞానిక ప్రయోగశాల ఆధ్వర్యంలో సైన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పాలనాధికారి, జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ కార్యక్రమానికి హాజరుకాగా, సంచార వైజ్ఞానిక ప్రయోగశాల బోధకుడు లక్ష్మణ్ మానవ శరీర నిర్మాణం, వివిధ అవయవాలు, వాటి విధులు, శరీరంలోని వివిధ వ్యవస్థల పనితీరును విద్యార్థులకు వివరించారు. శాస్త్రీయ నమూనాల సహాయంతో అంశాలను ప్రయోగాత్మకంగా వివరించి, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించారు.
ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ ప్రయోగాత్మక విద్య ద్వారా విద్యార్థులకు సైన్స్ అంశాలపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని, శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు.
విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్న సంచార వైజ్ఞానిక ప్రయోగశాల అధికారులను, సిబ్బందిని అభినందించారు.
కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, రాకేష్, ప్రవీణ్, సుష్మ మాధురి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దొరికినంత దోచుకుంటున్న సీఏలు

అక్టోబరు 26,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా నడి కూడా మండలంలోని పలు గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలలో (డ్వాక్రా)సీఏలుగా పనిచేస్తున్న మహి ళలు సంఘం సభ్యుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ప్రభుత్వం పేద మహిళలు ఆర్థికస్వావలంబన కోసం అందిస్తున్న పథకాలను అడ్డుపెట్టుకుని కొందరు సీఏలు అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు లింకు రుణాలు, స్త్రీ నిధి, వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినపుడు ప్రతీ సభ్యురాలి నుంచి కొంత కమీషన్ ఇవ్వాల్సి వస్తుందని సభ్యులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ముస్త్యా లపల్లి గ్రామంలో ప్రతీ సభ్యురాలి నుంచి రూ.1000 నుంచి 2500 వరకు వసూ లు చేస్తున్నారని, లేదంటే వారి దరఖాస్తులు పక్కన పెడుతున్నట్లు బర్ల లోన్ ఇప్పిస్తానని ప్రతి సభ్యురాలు దగ్గర ఐదు నుండి పదివేల రూపాయలు వసూలు చేస్తున్నారు అని వాపోతు న్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చిన్నారి మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరైన కీర్తి రెడ్డి



అక్టోబర్ 27,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రూపిరెడ్డిపల్లెలో మనవరాలి మొదటి పుట్టినరోజు వేడుకలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పంచగిరి కిషన్, నాయకులు శ్రీనివాస్, ధర్మారెడ్డి, తిరుపతి, దేవేందర్, మహేందర్, రవీందర్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్‌చెరు, అక్టోబర్ 26, మీ వార్త ప్రతినిధి:



టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేష్ కుమార్ గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.

# జవహర్ నగర్ అభివృద్ధికి రూ.35 కోట్ల నిధులు మంజూరు

- త్వరితగతిన పనులు ప్రారంభించాలని వీవీజ కమిషనర్‌ను కోరిన మాజీ మేయర్ కోటేష్ గౌడ్

జవహర్ నగర్, అక్టోబర్ 26: (వార్త ప్రతినిధి)



జవహర్ నగర్ డివిజన్ అభివృద్ధికి రూ.35 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, పనులను త్వరితగతిన ప్రారంభించాలని కమిషనర్‌ను కోరారు. జవహర్ నగర్ మాజీ మేయర్, డివిజన్-3 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జవహర్ నగర్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో రూ.35 కోట్ల నిధులను మంజూరు చేయించడంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.
మంజూరైన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వెంటనే జారీ చేసి, వర్క్ ఆర్డర్లు మంజూరు చేసి అభివృద్ధి పనులను వేగవంతంగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, పనులను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.
ఈ రూ.35 కోట్ల నిధులతో జవహర్ నగర్ డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాల పనులు చేపట్టడం ద్వారా ప్రజల చిరకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, సత్యం వంశరాజ్, ప్రధాన కార్యదర్శి ఎర్రగుడ్ల వెంకటేశ్వర్, గజ్వేల్ శంకర్, మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
జవహర్ నగర్ అభివృద్ధికి సహకరిస్తున్న ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నిధులు మంజూరులో కృషి చేసిన తోటకూర వజ్రేష్ యాదవ్, కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# నీటిని కాపాడండి, భవిష్యత్తును నిలబెట్టండి

- నేటి నీటి పొదుపు - రేపటి భవితకు మదుపు
- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న విజ్ఞప్తి

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్26



ఈ సంవత్సరం ఎలినినో ప్రభావము మూలంగా వర్షాలు సరిగా కురవక, భూగర్భ జలాలు అడుగంటుతున్న పరిస్థితుల్లో ప్రతి నీటి చుక్క ఎంతో విలువైనది అని హుజురాబాద్ నియోజకవర్గం బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న ఉద్బోదించినారు ఈ రోజు మనం నీటిని వృథా చేస్తే, రేపు మనమే నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని తమ ఆవేదన వ్యక్తం చేసినారు . వర్షాభావ పరిస్థితుల వలన తెలంగాణ రాష్ట్రం లో రానున్న వేసవికాలంలో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉంది అని భూగర్భ జలాల నిపుణులు పదే పదే ఆందోళన వ్యక్తం చేస్తున్నందున నీటిని పొదుపు చేయడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టడం, చెట్లను నాటే కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు ప్రజలు అవసరమైనంత నీటినే వినియోగించి ప్రతి నీటి చుక్కను పొదుపు చేసి అధిక సంఖ్యలో మొక్కలను నాటి వాటి సంరక్షణకు బాధ్యతను తీసుకొని వర్షాల పెరుగుదలకు దోహదపడాలన్నారు ప్రకృతిని కాపాడుతూ, భావితరాలకు నీటి భద్రత కల్పిద్దాం, నీరు లేనిది జీవితం లేదు చెట్టు లేనిదే ప్రకృతి రక్షణ లేదు అనే సత్యాన్ని గ్రహించి ఈరోజు మనం తీసుకునే చిన్న జాగ్రత్త రేపటి తరాలకు గొప్ప వరంగా మారుతుంది అన్నారు నీటిని కాపాడుదాం, చెట్లను పెంచుదాం, తెలంగాణను పచ్చగా మార్చి పరిరక్షిద్దాం అనే నినాదాలకు నిజరూపం దాల్చాల్సినటువంటి బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని పేర్కొన్నారు ప్రజా ప్రతినిధులు అధికారులు నీటిని పొదుపుగా వాడుదాం భవితను బంగారు మయంగా మార్చుకుందాం అని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రతి పౌరుడు నీటి విలువను తెలుసుకొనునట్లు బాధ్యతాయుతంగా ముందుండాలన్నారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్ (ఈవిఎస్), ఉపాధ్యక్షులు మామునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, గొర్రె చిరంజీవి కే ఆదామ్ కుడికాల ప్రభాకర్ పిట్ట శ్రీనివాస్ తూముల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఈర్ల రాజు ముదిరాజ్

పటాన్‌చెరు, అక్టోబర్ 26, మీ వార్త ప్రతినిధి:





పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్‌పూర్ మండల పరిధిలోని బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన ఈర్ల రాజు ముదిరాజ్‌ను కిష్టారెడ్డిపేటలోని రెయిన్బో మెడోస్ కాలనీ సొసైటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సొసైటీ నాయకులు మాట్లాడుతూ, ఈర్ల రాజు ముదిరాజ్ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**ప్రజల నమ్మకమే నా బాధ్యత**

అనంతరం ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై అభిమానం చూపించి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రెయిన్బో మెడోస్ కాలనీ సొసైటీ నాయకులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలు, నమ్మకం మరింత బాధ్యతను గుర్తుచేస్తున్నాయని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

**డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి**

రాబోయే రోజుల్లో బీరంగూడ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.
రాజకీయాలు పదవుల కోసం మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశమని పేర్కొంటూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం తన ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

**పార్టీ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా**

తనకు బీరంగూడ డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ఈర్ల రాజు ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ఐక్యంగా ముందుకు సాగుతానని, ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం కల్పిస్తూ ప్రజల మధ్య ఉంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.
రాబోయే ఎన్నికల్లో బీరంగూడ డివిజన్‌లో పార్టీ బలపరిచే అభ్యర్థి విజయానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీర్వాదాలు, కార్యకర్తల కృషి, నాయకుల మార్గదర్శకత్వంతో డివిజన్‌లో పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఆకాంక్షించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

ఈ కార్యక్రమంలో రెయిన్బో మెడోస్ కాలనీ మాజీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అశోక్ చౌదరి, ట్రెజరర్ ఉమామహేశ్వర్, జాయింట్ సెక్రటరీ మురళి, మాజీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, బీజేపీ నాయకులు విశ్వనాథం, సృజన్ గౌడ్, అనిల్, ప్రవీణ్ కుమార్, డి. అనిల్ కుమార్, వెంకటేష్, సంతోష్ కుమార్, సుధీర్, సతీష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కుంకుమేశ్వరాలయ అభివృద్ధికి రూ.5 కోట్లు

- వేములవాడ తరహాలో ఆలయ రూపురేఖల మార్పు ఎమ్మెల్యే రేవూరి

అక్టోబర్ 27,10,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 కోట్ల నిధులతో మహారాజ గోపురాలు, ప్రాకార మండపాలు, మాడవీధుల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.
ఆగస్టు 16న ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ నిధులతో చేపట్టే పనులు పూర్తయితే ఆలయ రూపురేఖలు మారడంతోపాటు పరకాల పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు గతంలో ఏ ప్రభుత్వం కేటాయించలేదని, గత ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధిని పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం తరహాలో కుంకుమేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమన్నారు.

**నాణ్యతలో రాజీ పడొద్దు**

ఆలయ అభివృద్ధి పనుల్లో సంబంధిత శాఖల అధికారులు, పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి అవినీతికి తావులేకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, కాంట్రాక్టర్ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల వినియోగం, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ ఛైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, అర్చకుడు కోమాళ్లపల్లి సంపత్‌శర్మ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎండోమెంట్ డి ఈ , పరకాల ఏ సి పి సతీష్ బాబు,ఆలయ ఏవో నాగేశ్వరరావు, పరకాల మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్‌కుమార్, నాయకులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఆలయ పాలకవర్గ సభ్యులు డా.రంగు సరోజన , తోట రవి, గోవిందు సత్యనారాయణ, ప్రజాపత్ సవాల్ రామ్, గౌరిశెట్టి నవీన్, ఆలయ వంశాను గత అర్చకులు నాగభూషణ శర్మ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి
- పెండింగ్‌లో ఉన్న నోటీసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలి
- భౌతిక, ఆన్‌లైన్ రికార్డులు, ఆధారాలను భద్రంగా నిర్వహించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

మన మీ వార్త అక్టోబర్ 26 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.






ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్రతి అంశాన్ని పక్కాగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
సోమవారం ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని పారదర్శకంగా, పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తొలగించడానికి సంబంధించి తగిన ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలను తప్పనిసరిగా భద్రపరచాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలి ఉన్న సుమారు 4.50 లక్షల పెండింగ్ పనులను రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల్లో, ఈ వారం చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్.ఐ.ఆర్. నోటీసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను ముగించాలని ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన దరఖాస్తులకు సంబంధించి సరైన కారణాలు, తగిన డాక్యుమెంట్లు, ఆధారాలను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 వేల దరఖాస్తులను అనర్హమైనవిగా గుర్తించగా, వాటిలో 44 వేల దరఖాస్తుల ప్రక్రియను తుది దశకు తీసుకువచ్చినట్లు తెలిపారు. అనర్హతకు సంబంధించిన ఆధారాలను రాజకీయ పార్టీలు, ఆర్‌టీఐ దరఖాస్తుదారులు లేదా ఇతరులు కోరినప్పుడు అందించేందుకు సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఫారం-6 దరఖాస్తుల పరిశీలనతో పాటు పెండింగ్ పనులను నవంబర్ 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం-7కు సంబంధించిన పెండింగ్ పనులను కూడా అదే గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఈ దరఖాస్తులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, ఆధారాలను సక్రమంగా భద్రపరచాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎల్.ఓ., ఏ.ఎల్.ఓ., ఈ.ఆర్.ఓ., బి.ఎల్.ఓ. స్థాయిల్లో అన్ని రికార్డులు, డాక్యుమెంట్లను భౌతికంగా, ఆన్‌లైన్‌లో భద్రంగా నిర్వహించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఏవైనా న్యాయపరమైన వివాదాలు తలెత్తినా, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు వచ్చినా వెంటనే అవసరమైన సమాచారం, ఆధారాలు అందించేలా రికార్డుల నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు సక్రమంగా నమోదయ్యేలా, అనర్హుల పేర్ల తొలగింపునకు సంబంధించి నిబంధనల ప్రకారం తగిన ఆధారాలు ఉండేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.
ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో భాగంగా.... పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను గడువు తేదీ లోగా పూర్తి చేస్తామని తెలియజేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఫారం--18 ద్వారా ఇప్పటికే దాదాపు 29,000 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు. గతేడాది దాదాపు 45,000 దరఖాస్తులు వచ్చాయని, ఈసారి కూడా దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు వివరించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను అదుపులోవు తీసుకున్న పోలీసులు

అక్టోబర్ 27,10 ,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



రేగొండ మండలంలో తెలంగాణ ఉద్యమకారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ ఎస్సై డి సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ తాళ్లపల్లి లింగమూర్తి గౌడ్ మరియు వివిధ సిబ్బంది ఆధ్వర్యంలో ఉద్యమకారులను అరెస్టు చేసి బైండోవర్ చేయడం జరిగింది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఈరోజు రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం ఉన్నది ఈ సందర్భంగా రేగొండ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ ఈ అరెస్టులతో బైండోవర్లతో ఉద్యమకారులను అన్నలేరని కచ్చితంగా ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ ఉద్యమం సమయంలో మేము ఎన్నో కష్టనష్టాలు అనుభవించామని తెలంగాణ ఉద్యమం కోసం మా సమయాన్ని కొన్ని సంవత్సరాలు వృధా చేశామని కావున మమ్మల్ని ఇప్పటికైనా గుర్తించి ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు 250 గజాల ప్లాటు, 25 వేల పెన్షన్, హెల్త్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారుల పిల్లలకు విద్య వైద్యం మరియు ఫ్రీ బస్సు పాస్ ఇలాంటి హామీలు ఎన్నో ఇవ్వడం జరిగింది కావున ఇప్పటికైనా ఈ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు పున్నం రవి, మాజీ ఎంపిటిసి లు మైస భిక్షపతి, పట్టెం శంకర్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి రేగొండ మాజీ సర్పంచి ఏడు నూతాల విజేందర్ రెడ్డి ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు గోగుల అశోక్ రెడ్డి, రూపిరెడ్డి లింగారెడ్డి, గండి తిరుపతి గౌడ్ బిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుర్రాల సుమన్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పసుల అశోక్, మాడగాని రామచందర్ గౌడ్, వెల్దండి అశోక్, ముదురుకోల్ల సుధాకర్ మాచర్ల లింగమూర్తి తదితరులు బైండోవర్ అయ్యారు

# కుంరం భీం వర్ధంతి కి జోడేఘాట్ కు ఆదివాసీల పయనం

- దేవాపూర్ లో కుంరం భీం కు నివాళులు..

కాసిపేట, అక్టోబర్ 26 : (మన మీ వార్త మండల ప్రతినిధి)



నిజాం ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, ఆదివాసీల హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ వీరుడు కుంరం భీం వర్ధంతిని పురస్కరించుకుని కాసిపేట మండలంలోని వివిధ ఆదివాసి గ్రామాల ప్రజలు జోడేఘాట్ కు తరలివెళ్లారు. దేవాపూర్ లో కుంరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జోడేఘాట్ కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ, జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం కుంరం భీం సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ తో పాటు వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కుంరం భీం ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాసిపేట మండలంలోని వివిధ గిరిజన గ్రామాల నుంచి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో జోడేఘాట్ కు తరలివెళ్లడం ద్వారా కుంరం భీం పై తమకున్న అభిమానాన్ని, ఆయన పోరాట స్ఫూర్తిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ సర్పంచ్ సిడాం రాందాస్ రాయిసెంటర్ సర్మెడి కుంరం జనార్దన్, తుడుందెబ్బ జాతీయ అధ్యక్షుడు ఆడ జంగు, ఆత్రం జంగు, మడావి అనంత్ రావు, గ్రామస్థులు, కాసిపేట మండలంలోని వివిధ గిరిజన గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

# కోలం గూడాలకు ఇళ్ల మంజూరు చేయాలి

- ప్రజావాణిలో కోలం సేవా సంఘం నాయకుల వినతి

కాసిపేట, అక్టోబర్ 26 : (మన మీ వార్త మండల ప్రతినిధి)






మండలంలోని పెద్దాపూర్, పావులగూడ కోలం గూడాలకు ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయాలని కోరుతూ కోలం సేవా సంఘం నాయకులు సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దాపూర్, పావులగూడ కోలం గూడాల్లో అర్హులైన కుటుంబాలకు ఇప్పటివరకు ఇళ్లు మంజూరు కాలేదని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాసిపేట మండలంలో ఏడు కోలం పీవీటీజీ గ్రామాలు ఉన్నప్పటికీ, ఆయా గూడాల్లోని పేద కుటుంబాలకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా లబ్ధి చేకూరడం లేదని పేర్కొన్నారు. ఇళ్ల మంజూరు కోసం పలుమార్లు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించడంతో పాటు మంచిర్యాల జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. తమ సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించిన ఆదిమ తెగల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పీఎం జన్మన్ పథకం ద్వారా అర్హులైన కోలం కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలను సమీకరించి కలెక్టరేట్ ముట్టడికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోలం సేవా సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఆత్రం మహేష్, టేకం భగవంత్‌రావు పాల్గొని అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నడికూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నడికూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయని తెలిపారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా సంఘం భవనాలను ప్రారంభించారు.

## గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియపై యువతను చైతన్యపరుస్తున్న రేగొండ బి ఆర్ ఎస్ నాయకులు..



అక్టోబర్ 27-10-2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లి, రాయపల్లి, దమ్మన్నపేట గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియ గురించి వివరించడం జరిగింది. అలాగే ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సర్పంచులను కలిసి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు ఇంగే మహేందర్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బి.ఆర్.ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, బి.ఆర్.ఎస్ యువజన నాయకుడు బానోత్ వినోద్, నాగుర్లపల్లి సర్పంచ్ బూర్గుల రాంబాబు, ఉపసర్పంచ్ సూర గణేష్, గ్రామ అధ్యక్షుడు ఏనుగు భూపతిరెడ్డి, గండ్ర యువసేన నాయకుడు నగేష్, బొల్ల రాజు రెడ్డి, మోర్ రాజు, బొల్లిపెల్లి సదయ్య, జనగాని బిక్షపతి, పెద్దిరెడ్డి రాజు, కుంట రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల కోటు నమోదు కార్యక్రమం

అక్టోబర్, 26,10,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



నల్లగొండ-వరంగల్-ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా తానూ మరియు తమ కుటుంబ సభ్యుల గ్రాడ్యుయేట్స్ ఓట్లు నమోదు చేసుకున్న పత్రాలను స్థానిక బి ఎల్ ఓఎంక్వయిరీ చేస్తున్న క్రమంలో అప్లై చేసుకున్న పత్రాలను చూపిస్తున్న టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్- చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను. ఈ సందర్భంగా డాక్టర్. మడికొండ శ్రీను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మద్దతుగా గ్రాడ్యుయేట్స్ అందరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో శ్రీ. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని బలపరచాలని పిలుపునిచ్చారు.

## ముత్యంపల్లిలో ఘనంగా కుంరం భీం వర్ధంతి

కాసిపేట, అక్టోబర్ 26: (మన మీ వార్త మండల ప్రతినిధి)




ఆదివాసీ పోరాట యోధుడు కుంరం భీం 86వ వర్ధంతిని పురస్కరించుకుని కాసిపేట మండల కేంద్రం ముత్యంపల్లిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కుంరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన త్యాగాలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు నాయక్‌పోడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, ముత్యంపల్లి మాజీ సర్పంచ్ ఆడే బాదు, నాయకుడు పెద్రం శంకర్ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా కుంరం భీం సాగించిన పోరాటం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. నేటి యువత భీం ను ఆదర్శంగా తీసుకుని, సమాజ శ్రేయస్సు కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి సంకె రవి, బీజేపీ మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్, సామాజిక చైతన్య వేదిక ముఖ్య సలహాదారు మద్దవేణి చిన్న భీమయ్య, బన్న రాములు, హేమచంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కు కృతజ్ఞతలు తెలిపిన - తుంగతుర్తి రవి





బోడుప్పల్ సర్కిల్ అక్టోబర్ 26 (మన మీ వార్త)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్ వి ఫౌండేషన్ తుంగతుర్తి రవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు,పలు డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపార ప్రముఖులు, డివిజన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తుంగతుర్తి రవిని ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నోటు పుస్తకాలు, పెన్నులు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండి రాజకీయ, వ్యాపార రంగంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ, తన జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా, సోషల్ మీడియా మాధ్యమం ద్వారా, శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ తన కోరిక మేరకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, బహుమతిగా అందించిన కాంగ్రెస్ నేతలకు ,కార్యకర్తలకు, మేడిపల్లి ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలి - ఈటల పాదయాత్రకు బీజేపీ సన్నాహాలు



జవహర్ నగర్, అక్టోబర్ 26: (వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర నిర్వహణపై బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జవహర్ నగర్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అక్టోబర్ 27న ఉదయం 8 గంటలకు ఎదులాబాద్‌లో ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర అక్టోబర్ 30న జవహర్ నగర్‌లో జరిగే భారీ బహిరంగ సభతో ముగియనుందని తెలిపారు.

డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర దుర్వాసన, పర్యావరణ కాలుష్యం, అనారోగ్య సమస్యలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదని, ఇది ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. కాబట్టి రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ప్రజలు, ప్రజా సంఘాలు మరియు వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంచార్జ్ రవీందర్ గౌడ్, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, రాము నాయక్, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, కె. యాదగిరి, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బ్యాంకులు.. పటిష్ట లాభాలు




ప్రయివేట్ రంగ దిగ్గజం కొటక్ మహీంద్రా బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026--27) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. వార్షికంగా జూలై--సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 26 శాతం ఎగసి రూ. 5,645 కోట్లకు చేరింది. స్టాండెలోన్ నికర లాభం సైతం 29 శాతం జంప్‌చేసి రూ. 4,212 కోట్లను తాకింది. ఆదాయం పుంజుకోవడం, ప్రొవిజన్లు తగ్గడం ఇందుకు సహకరించింది. నికర వడ్డీ ఆదాయం 16 శాతం వృద్ధితో రూ. 8,459 కోట్లకు చేరింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.39 శాతం నుంచి 1.04 శాతానికి దిగివచ్చాయి. స్లిప్పేజీలు రూ. 1,629 కోట్ల నుంచి రూ. 1,230 కోట్లకు తగ్గాయి. మొత్తం ప్రొవిజన్లు 15 శాతం వెనకడుగుతో రూ. 803 కోట్లకు పరిమితమయ్యాయి. ప్రయివేట్ రంగ సంస్థ ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2026--27) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. వార్షికంగా జూలై--సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం మూడు రెట్లు దూసుకెళ్లి రూ. 1,045 కోట్లకు చేరింది. గతేడాది(2025--26) ఇదే కాలంలో కేవలం రూ. 352 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 11,828 కోట్ల నుంచి రూ. 14,218 కోట్లకు జంప్‌చేసింది. వడ్డీ ఆదాయం సైతం రూ. 9,937 కోట్ల నుంచి రూ. 11,922 కోట్లకు ఎగసింది. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 1.86 శాతం నుంచి 1.32 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.52 శాతం నుంచి 0.4 శాతానికి దిగివచ్చాయి. కనీస మూలధన నిష్పత్తి 14.67 శాతంగా నమోదైంది.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు వివిధ రకాల పథకాల గురించి అవగాహనా కార్యక్రమం

లక్ష్మణ్ చందా, అక్టోబర్ 26 మన మీ వార్త)

మండలంలోని చామనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు వివిధ రకాల పథకాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణలోని రైతులు, చిన్న వ్యాపారులు, మరియు సామాన్య ప్రజల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడుతున్న, ప్రభుత్వ రంగ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఈ బ్యాంకులో సామాన్యుల కోసం ఎన్నో రకాల అద్భుతమైన పథకాలు ఉన్నాయి. తెలంగాణ బ్యాంక్ అందిస్తున్న ముఖ్యమైన సేవింగ్స్ లోన్, మరియు ఇన్సూరెన్స్ పథకాల గురించి, వివరించడం జరిగింది. సాధారణ సేవింగ్స్ ఖాతా చాలా తక్కువ కనీస నిల్వ తో ఈ కథ తెరవచ్చని, టీజీబీ సురక్ష ఫిక్స్ డిపాజిట్ చేసుకునే సదుపాయం వ్యవసాయ రుణాలు రైతులకు తక్కువ వడ్డీకే పంట రుణాలు లభిస్తాయి, అలాగే ట్రాక్టర్లు బోర్వెల్స్ కోసం కూడా లోన్లు ఇస్తారు. అదేవిధంగా బంగారు రుణాలు అత్యవస సమయంలో మీ ఇంట్లో ఉండే బంగారం పై తక్కువ వడ్డీకే వేగంగా లోన్ పొందవచ్చు, ముద్ర రుణాలు చిన్న వ్యాపారాలు కిరాణా దుకాణాలు పెట్టుకునే వారికి రూ



50 వేల నుండి 10 లక్షల వరకు పూచికత్తు లేని ముద్ర రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గృహ మరియు విద్య రుణాలు సొంతింటి కల నిజం చేసుకోవడానికి హోమ్ లోన్స్, పిల్లల ఉన్నత చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్ కూడా ఇస్తామని తెలిపారు. పొదుపు సంఘాల మహిళల (డ్వాక్రా మహిళల) స్వయం ఉపాధి కోసం ప్రత్యేక రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కేవలం తక్కువ ఖర్చుతోనే రెండు లక్షల ప్రమాద బీమా, మరియు అటల్ పెన్షన్ యోజన 60 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి నెల గ్యారంటీగా పెన్షన్ వచ్చే అద్భుతమైన పథకం ఇలాంటి పథకాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా చామన్ పెల్లి సర్పంచ్ ఈ సందర్భంగా లక్ష్మి సుదర్శన్ మాట్లాడుతూ ఇటీవల గ్రామం లో ఇన్సూరెన్స్ లేక చనిపోయిన వారిని తలచుకొని బాధ పడ్డారు, అదే విదంగా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు 18 నుండి 70 సంవత్సరాలు గల భారతీయ పౌరులు దీనికి అర్హులు లక్ష్మీ సుదర్శన్ తన మంచి మనసుతో 100 మందికి గ్రామీణ్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఈ ప్రీమియం సంవత్సరానికి ?20 మాత్రమే కడితే చాలు ఇది మీ బ్యాంక్ ఖాతా నుండి ఆటో - డెబిట్ అవుతుంది. ఈ బీమా పరిహారం ప్రమాదవశాత్తు మరణించిన లేదా అంగవైకల్యాం సంభవించిన రెండు లక్షల రూపాయలు మనకు ఇన్సూరెన్స్ రూపంలో అందుతాయని, పాక్షిక అంగవైకల్యానికి ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ చూపిస్తానని హామీ ఇచ్చారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్సూరెన్స్ ఫిక్స్ డిపాజిట్లు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు అవసరమైన నీరు అందించేందుకు చర్యలు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా అక్టోబర్ 26 (మన మీ వార్త)

రైతుల పంటలకు అవసరమైన సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం సాయంత్రం మామడ మండలం పొన్కల్ సదర్మాట్ బ్యారేజీ, ఖానాపూర్ మండలం మేడంపల్లి సదర్మాట్, కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ గ్రామాల్లోని చివరి ఆయకట్టు పంటలను పరిశీలించారు. ముందుగా మామడ మండలం పొన్కల్ వద్ద గల సదర్మాట్ ప్రాజెక్టును పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి ప్రాజెక్టుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం, ప్రస్తుత నీటి నిల్వ వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆ తర్వాత ఖానాపూర్ మండలం మేడంపల్లి గ్రామం వద్ద సదర్మాట్ ప్రాంతాన్ని



పరిశీలించారు. సదర్మాట్ ప్రస్తుత పరిస్థితిని చూశారు.

అనంతరం కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ గ్రామాల్లో చివరి ఆయకట్టు రైతుల పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీలో ప్రస్తుతం ఒక టిఎంసి నీరు అందుబాటులో ఉందని, రైతుల పంటలు కోతల దశకు చేరుకున్నాయని, లభ్యంగా ఉన్న నీటిని రైతుల పంటలకు అవసరమైన మేరకు అందిస్తామన్నారు. నది పరివాహకం మధ్యలో ఉన్న నీటి మళ్లింపులు తొలగిస్తే, పంటలకు నీరు అందివ్వడంలో ఇబ్బంది ఉండదు అని పేర్కొన్నారు. నీటిని వృధా చేయవద్దని సూచించారు. రైతులు ఆందోళన చెందకూడదన్నారు. పాత మద్దిపడగ గ్రామంలో తాగునీటి సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కలెక్టర్ తాగునీటి సమస్య తీర్చేందుకు ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్లోరిన్ సమస్య లేని ప్రాంతాన్ని గుర్తించి, బోర్ వెల్ వేయించి నీటిని అందిస్తామని తెలిపారు.

ఈ పర్యటనల్లో నీటిపారుదల శాఖ ఈఈ ప్రవీణ్, డిఈ సురేందర్, తహసిల్దార్లు శ్రీనివాస్, సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, సునీత, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత కాసిపేటే లక్ష్యం

- మత్తు పదార్థాల నిర్మూలనకు యువత బైక్ ర్యాలీ

కాసిపేట, అక్టోబర్ 26 :(మన మీ వార్త మండల ప్రతినిధి)

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలను అరికట్టి యువత భవిష్యత్తును కాపాడాలని మండల యువత పిలుపునిచ్చింది. మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాసిపేట, ముత్యంపల్లి గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా నినదించారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి సానుకూల మార్గాల్లో పయనిస్తూ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును కాపాడటంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల్లో గంజాయి







విక్రయాలు, సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అక్రమ విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువతను క్రీడలు, ఉపాధి అవకాశాలు, సామాజిక కార్యక్రమాల వైపు మళ్లించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే యువతలో మానసిక ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పెద్దల సహాయం తీసుకోవాలని, సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని పేర్కొన్నారు. యువత మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు అవసరమైన సహాయక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. "మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. జీవితానికి దగ్గరగా ఉండండి. గంజాయి రహిత కాసిపేట మండల నిర్మాణం మనందరి బాధ్యత" అని యువత నినదించింది. గంజాయి నిర్మూలనకు ప్రజలు, యువజన సంఘాలు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది.

ఒక్క పరుగు తేడాతో డబుల్ సెంచరీ మిస్..

## న్యూజిలాండ్-ఎ పై పడిక్కల్ దండయాత్ర

**న్యూజిలాండ్-ఎతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో పడిక్కల్ వీరవిహారం**

**248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్సర్లతో 199 పరుగులు**

**అంపైర్ వివాదాస్పద నిర్ణయంతో డబుల్ సెంచరీ మిస్**

**సాయి సుదర్శన్, యష్ రాథోడ్‌లతో భారీ భాగస్వామ్యాలు**

**తొలి ఇన్నింగ్స్ వెనుకబాటు నుంచి ఇండియా-ఎ ఊహించని కంబ్యాక్**



న్యూజిలాండ్-ఎ జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టు మ్యాచ్‌లో భారత్-ఎ జట్టు అద్భుత పునరాగమనం (కంబ్యాక్) సాధించింది. భారత యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (199) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో మ్యాచ్‌పై ఇండియా-ఎ పూర్తి ఆధిపత్యం సాధించింది. బెర్ట్ సట్‌క్లిఫ్ ఓవల్ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్ మూడో రోజు పోరులో పడిక్కల్ సుడిగాలి సెంచరీతో జట్టును సురక్షిత తీరానికి చేర్చాడు. పడిక్కల్ 248 బంతుల్లో 24 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 80.24 స్ట్రైక్ రేట్‌తో 199 పరుగులు సాధించాడు. అయితే టీ విరామానికి 10 నిమిషాల ముందు జాక్ గిబ్సన్ బౌలింగ్‌లో అంపైర్ ఇచ్చిన క్యాచ్ ఔట్ నిర్ణయంతో పడిక్కల్ తీవ్ర అసంతృప్తికి లోనయ్యాడు. బంతి బ్యాట్‌కు అసలు తగలలేదని సైగలు చేస్తూ, మైదానంలోనే అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ నిరాశగా వెనుతిరిగాడు. కేవలం ఒక్క పరుగు తేడాతో ద్విశతకం (డబుల్ సెంచరీ) చేజార్చుకున్నప్పటికీ, అతడు ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది.

# ముస్లిం నూర్‌భాషా సంఘానికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఏర్పాటు చేయాలి

**– రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీ షేక్ జానీ భాయ్ డిమాండ్**

మీ వార్త అక్టోబర్ 26 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా, నడిగూడెం: ముస్లిం నూర్‌భాషా (దూదేకుల) సామాజిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి, చైర్మన్ పదవిని కల్పించాలని రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీ షేక్ జానీ భాయ్ డిమాండ్ చేశారు

**సూర్యాపేట జిల్లా కేంద్రం...**

రాష్ట్ర నూర్‌భాషా సంఘం జేఏసీ చైర్మన్ బాబు జానీ భాయ్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లభాపురం గ్రామంలో నూర్‌భాషా సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ జనరల్ సెక్రటరీ షేక్ జానీ భాయ్ మరియు జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాషా భాయ్ కలిసి జెండా ఊపి భారీ ర్యాలీని ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల మీదుగా ర్యాలీ కొనసాగి సభా ప్రాంగణానికి చేరుకుంది.

అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 1000 మంది దూదేకుల సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానీ భాయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నూర్‌భాషా, దూదేకుల సామాజిక వర్గ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘటితంగా ముందుకు సాగుతూ సామాజిక అభివృద్ధి కోసం కలిసికట్టుగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.




దూదేకుల సామాజిక వర్గానికి ప్రభుత్వం తగిన గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ పదవిని కేటాయించాలని ఆయన కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ఉంటూ తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాషా భాయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మదీనా మీరా, సూర్యాపేట జిల్ల అధ్యక్షులు మీరా, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసిం, సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షుడు మీరా రహీం, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు సైదులు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

అలాగే అబ్బాస్, మైవెల్లి, సైదా ఖాసిం భాయ్, సయ్యద్ హుస్సేన్, ఆదామ్, షరీఫ్, జానీ, పాషా, సయ్యద్ మీరా, గాలి భాయ్, మదర్ సాహెబ్, జామియా, కాజా మియా తదితరులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనం ఐకమత్యం, సామాజిక చైతన్యానికి వేదికగా నిలిచింది.

# దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యానికి పెద్దపీట

బ్రిక్స్ దేశాల మధ్య పార్లమెంటరీ సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై భారత్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల నుంచి వచ్చిన పార్లమెంటరీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. దిల్లీలోని సంవిధాన్ సదన్‌లో జరుగుతున్న 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్ ప్రారంభ సమావేశం అనంతరం ఈ భేటీ జరిగింది.

వివిధ దేశాలకు చెందిన పార్లమెంటు సభ్యులను ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా ఆహ్వానించారు. తర్వాత కొంతమంది సభ్యులతో ముచ్చటించిన మోదీ, పార్లమెంట్ భవన సముదాయంలో బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. అనంతరం బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, అంతర్జాతీయ వేదికలపై గ్లోబల్ సౌత్ దేశాల గొంతుకను బలంగా వినిపించాల్సిన బాధ్యత బ్రిక్స్ దేశాలపై ఉందన్నారు. సంస్కృతి, భాషా పరంగా వైవిధ్యాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసమే బ్రిక్స్ దేశాలను ఐక్యంగా ఉంచుతోందని తెలిపారు. యుద్ధాలు, ఆర్థిక అస్థిరత, వాణిజ్య ఉద్రిక్తతలు, ఉగ్రవాదం వంటి సవాళ్లతో ప్రపంచం అనిశ్చితిని ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి చర్చలు, దౌత్యం ఎంతో అవసరమని ఓంబిర్లా పేర్కొన్నారు.




**పార్లమెంటరీ వ్యవస్థలో ఆవిష్కరణలు అవసరం**

ప్రజాస్వామ్య సంస్థల పనితీరును మెరుగుపరచడంలో ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని లోక్‌సభ స్పీకర్ పేర్కొన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడమే ఆవిష్కరణ కాదని, కొత్త ఆలోచనలు, ప్రగతిశీల విధానాలు, సంస్థాగత సంస్కరణలు కూడా అందులో భాగమేనని వివరించారు. ఈ మార్పుల ద్వారా పార్లమెంటరీ వ్యవస్థను మరింత సమర్థంగా, పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యానికి అనుకూలంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. చర్చల నాణ్యతను పెంచడం, ప్రజలతో అనుసంధానాన్ని మెరుగుపరచడం, వారి మారుతున్న అంచనాలకు అనుగుణంగా స్పందించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే పార్లమెంట్లు పారదర్శకంగా పనిచేయడంతో పాటు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

**దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం**

యువత ఆశయాలు, ఆలోచనలు, సమస్యలను పార్లమెంట్లు శ్రద్ధగా వినాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. యువతలోని శక్తి, సృజనాత్మకత, నైపుణ్యాలను దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా మార్గనిర్దేశం చేయాల్సిన బాధ్యత పార్లమెంట్లపై ఉందని అన్నారు. వారి ఆశలు, ఆందోళనలను అర్థం చేసుకుని, విధాన రూపకల్పనలో యువత అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలు కాలానుగుణంగా మారుతున్నందున పార్లమెంటరీ వ్యవస్థలు కూడా ఆ మార్పులకు అనుగుణంగా అభివృద్ధి చెందాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం కల్పించిన అధికారాలే ప్రజాస్వామ్య సంస్థల బలం కాదని, నిర్మాణాత్మక చర్చలు, ఏకాభిప్రాయ సాధన, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం కూడా అంతే ముఖ్యమని వివరించారు.

**పార్లమెంటరీ సహకారంపై చర్చలు**

బ్రిక్స్ దేశాల పార్లమెంటరీ నేతలు, ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఈ ఫోరమ్ పరస్పర సహకారాన్ని పెంపొందించడం, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంపై చర్చించేందుకు అవకాశం కల్పిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

**పలు దేశాల ప్రతినిధుల హాజరు**

ఈ ఫోరమ్‌లో బ్రెజిల్, రష్యా, చైనా, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), ఇరాన్ వంటి బ్రిక్స్ సభ్య దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. భాగస్వామ్య దేశాల నుంచి బెలారస్, క్యూబా, థాయ్‌లాండ్, ఉగాండా, వియత్నాం, ఉజ్బెకిస్థాన్, కజకిస్థాన్ ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌తో పాటు పలువురు పార్లమెంటు సభ్యులు కూడా విదేశీ ప్రతినిధులతో సమావేశమయ్యారు.

# రక్షణ రంగానికి భారీ బూస్ట్

**న్యూఢిల్లీ:** దేశ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ దళాల కోసం రూ.2.12 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోలు ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కొనుగోళ్లలో తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లు, దీర్ఘశ్రేణి కామికేజ్ డ్రోన్లు, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, నిఘా పరికరాలు ఉన్నాయి.

**సైన్యం కోసం ఆధునిక ఆయుధ వ్యవస్థలు**

భారత సైన్యం కోసం అధిక చలనశీలత కలిగిన వాహనాలు, స్వయంచాలక ట్రాక్డ్ గన్ వ్యవస్థలు, గన్‌షాట్ రెస్పాన్స్ సిస్టమ్ (జీఎస్ఆర్ఎస్), తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లు, అత్యల్ప శ్రేణి వైమానిక రక్షణ వ్యవస్థలు (వీఎస్‌హెచ్ఓఆర్ఏడీఎస్), డ్రోన్లను ఎదుర్కొనే వ్యవస్థలు (సీ-యూఏఎస్) కొనుగోలుకు ఆమోదం లభించింది. అలాగే ఇతర డ్రోన్ వ్యవస్థలు, మానవరహిత వైమానిక నిఘా వ్యవస్థలు, సమీకృత నిఘా-దాడి వ్యవస్థలు, దీర్ఘశ్రేణి కామికేజ్ డ్రోన్ల కొనుగోలుకు కూడా డీఏసీ పచ్చజెండా ఊపింది. ఈ వాహనాలు కఠినమైన భౌగోళిక పరిస్థితుల్లో సైన్యం కదలికలను, రవాణా సామర్థ్యాలను మెరుగుపరచనున్నాయి. స్వయంచాలక ట్రాక్డ్ గన్ వ్యవస్థలు వేగంగా కదులుతూ కాల్పులు జరిపేందుకు ఉపయోగపడతాయి. గన్‌షాట్ రెస్పాన్స్ సిస్టమ్ యుద్ధరంగంలో కాల్పులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడంలో తోడ్పడుతుంది. తేలికపాటి బహుళ ప్రయోజన హెలికాప్టర్లను భారత సైన్యం, వైమానిక దళం వినియోగించనున్నాయి.



నిఘా, శోధన, రక్షణ చర్యలు, సైనికుల తరలింపు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి అవసరాలకు వీటిని ఉపయోగించవచ్చు. అత్యల్ప శ్రేణి వైమానిక రక్షణ వ్యవస్థలు సమీప దూరంలో ఎదురయ్యే వైమానిక ముప్పులను అడ్డుకోవడానికి ఉపయోగపడతాయి. డ్రోన్లను గుర్తించి ఎదుర్కొనే వ్యవస్థలు సైనిక స్థావరాలు, యుద్ధ ట్యాంకులు, ఇతర కీలక రక్షణ వనరుల భద్రతను పెంచడంలో సహాయపడతాయి.

**నౌకాదళం కోసం క్షిపణి నిరోధక వ్యవస్థలు**

భారత నౌకాదళం కోసం యాక్టివ్ ఆఫ్‌బోర్డ్ డెకాయ్ సిస్టమ్ (ఏఓడీఎస్)తో పాటు ఇతర కీలక నౌకాదళ పరికరాల కొనుగోలుకు కూడా ఆమోదం లభించింది. శత్రువుల నౌకా విధ్వంసక క్షిపణులను దారి మళ్లించి, నౌకలకు రక్షణ కల్పించడంలో ఏఓడీఎస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ వ్యవస్థ నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకల రక్షణ సామర్థ్యాలను మరింత పెంచనుంది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించి, నిర్మించనున్న నౌకాదళ పరికరాలు భారత నౌకాదళ పోరాట సామర్థ్యాలను బలోపేతం చేయనున్నాయి. దేశీయ సాంకేతిక పరిజ్ఞానానికి ప్రోత్సాహం లభించడంతో పాటు రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యానికి ఇవి దోహదపడనున్నాయి.

**వైమానిక దళానికి అధునాతన పరికరాలు**

భారత వైమానిక దళం కోసం హెలికాప్టర్లు, వైమానిక రక్షణ వ్యవస్థలు, ఆయుధాలు, మొబైల్ ఎక్స్-బ్యాండ్ డాప్లర్ వాతావరణ రాడార్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. హెలికాప్టర్లు వైమానిక రవాణా అవసరాలను తీర్చడంతో పాటు వివిధ కార్యాచరణల్లో ఉపయోగపడనున్నాయి. ఎక్స్-బ్యాండ్ డాప్లర్ వాతావరణ రాడార్లు సరిహద్దు, వ్యూహాత్మక ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని అందించనున్నాయి. దీనివల్ల వైమానిక కార్యకలాపాల ప్రణాళిక, నిర్వహణ మరింత సమర్థంగా సాగేందుకు అవకాశం ఉంటుంది.

**దేశీయ పరిశ్రమలకు ప్రాధాన్యం**

రక్షణ పరికరాల కొనుగోళ్లలో స్వదేశీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం ఆమోదించిన కొనుగోళ్లలో సుమారు 82 శాతం విలువైన పరికరాలను భారతీయ పరిశ్రమల నుంచే సమకూర్చుకోనున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నిర్ణయం దేశీయ రక్షణ తయారీ రంగానికి ఊతమివ్వడంతో పాటు, ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానంలో విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించే దిశగా దోహదపడనుంది. సైన్యం, నౌకాదళం, వైమానిక దళాల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను సమకూర్చుకోవడం ద్వారా దేశ రక్షణ సామర్థ్యాలను మరింత పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ



పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఊరట లభించడంతో బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది కాంగ్రెస్. బీజేపీని నేరస్థులు నడిపే పార్టీగా అభివర్ణించింది. గాంధేయ మార్గంలో పోరాడి, ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఓడిస్తామని పేర్కొంది. బీజేపీ నేత అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా సోమవారం ఉదయం ప్రకటించగా, ఆ తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. నిజం గెలిచిందని పేర్కొంది. బీజేపీ అధికారంలోకి రావడానికి నేరాలకు పాల్పడిన వారిని ప్రోత్సహిస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. ఆ పార్టీని ఓడించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అయితే ఆ పోరాటం హింసకు తావులేకుండా మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే సాగుతుందని చెప్పారు. ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఎదుర్కొంటామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 2018లో చేసిన వ్యాఖ్యల్లో పరువు నష్టం కలిగించే అంశం లేదని కోర్టు స్పష్టం చేసిందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. అమిత్ షాను వ్యక్తిగతంగా కించపరచాలనే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని రాహుల్ తరఫున హాజరైన న్యాయవాది వాదించారు. "ఈ కేసులో రాహుల్ గాంధీ నిర్దోషిగా విడుదలయ్యారు. ఫిర్యాదుదారునికి దావా వేసేందుకు చట్టపరమైన అర్హత లేదని కోర్టు నిర్ధారించింది. రాహుల్ గాంధీ నిర్దోషిగా తేలడం పట్ల ప్రస్తుతం మా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాం. తీర్పు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించలేదు. ఈ కేసును కొట్టివేయడానికి గల నిర్దిష్ట కారణాలు లేదా ప్రాతిపదిక ఏమిటో, పూర్తి తీర్పు ప్రతిని చూసిన తర్వాతే చెప్పగలము" అని రాహుల్ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా అన్నారు. తాజాగా ఆ కేసులో విచారణ పూర్తి చేసిన సుల్తాన్‌పుర్ ప్రత్యేక కోర్టు రాహుల్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శుభమ్ వర్మ తీర్పు వెలువరించారు. కోర్టు నిర్ణయంతో ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఆ కేసుకు ముగింపు లభించింది. తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ గాంధీ కోర్టులోనే ఉన్నారు. అనంతరం ఆయన బయటకు రాగానే కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. డప్పులు కొడుతూ, మిఠాయిలు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. 'సత్యమేవ జయతే' అంటూ నినాదాలు చేశారు. కోర్టు తీర్పు తమ వాదనకు బలం చేకూర్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. అదే సమయంలో బీజేపీపై రాజకీయ విమర్శలను మరింత గట్టిగా వినిపించింది. 2018లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వివాదం మొదలైంది. ఆ సమయంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారని వ్యాఖ్యానించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యలు అమిత్ షా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ సుల్తాన్‌పుర్‌కు చెందిన బీజేపీ నేత విజయ్ మిశ్రా కోర్టును ఆశ్రయించారు. 2018 ఆగస్టు 4న విజయ్ మిశ్రా పరువు నష్టం ఫిర్యాదు దాఖలు చేశారు. ఆ కేసులో రాహుల్ గాంధీ 2023లో కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. అనంతరం కేసు విచారణ కొనసాగింది. రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఫిర్యాదుదారుడు తప్పుబట్టగా, వాటిని సందర్భం నుంచి విడదీసి చూస్తున్నారని కాంగ్రెస్ నేత తరఫు న్యాయవాదులు వాదించారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల మార్గాలను ఉపయోగిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఓటు చోరీకి సంబంధించి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని ఖర్గే అన్నారు. అయినప్పటికీ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరితే, ఎన్నికల సంఘం వాణిజ్య రహస్యాలు అనే కారణంతో సమాధానం ఇవ్వడానికి నిరాకరించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకత అవసరమని డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 16.18 లక్షల ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన వివరాలను బహిరంగంగా వెల్లడించలేదని ఆరోపించారు. పిలిభిత్ జిల్లాలో 10,470 మంది ఓటర్ల రికార్డుల్లో అవకతవకలు గుర్తించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తులపై విచారణకు ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఓటరు జాబితాల్లో కొత్తగా పేర్లు చేర్చడం, తొలగించడం, వివరాల్లో మార్పులు చేయడం వంటి ప్రక్రియల్లో ఈ ఫారాలు కీలక పాత్ర పోషిస్తాయి.

**మూడు ప్రధాన డిమాండ్లు**

బీజేపీకి, ఎన్నికల సంఘానికి మధ్య కుమ్మక్కు ఉందన్నది ఇండియా కూటమి ఆరోపణ అని ఖర్గే పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మూడు ప్రధాన డిమాండ్లను ముందుకు తెచ్చారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి. ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించే 2023 చట్టాన్ని రద్దు చేయాలి. ఎస్ఐఆర్ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలి. అక్రమంగా తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలి. అన్ని ఎన్నికలను పేపర్ బ్యాలెట్ల ద్వారా నిర్వహించాలని కూడా ఖర్గే డిమాండ్ చేశారు. ఈ పోరాటం కేవలం ఓట్ల పరిరక్షణకే పరిమితం కాదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రజా ఉద్యమమని వ్యాఖ్యానించారు.

**భారీ ర్యాలీకి పిలుపు**

ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న దిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

**మన్ కీ బాత్‌ను పక్కన పెట్టండి : జైరాం రమేశ్**

మరోవైపు, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయంటూ ప్రధాని మోదీని కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకుంది. దీపావళికి ముందు ఆహార పదార్థాలు, డ్రై ఫ్రూట్స్ ధరలు పెరగడం సామాన్య కుటుంబాల బడ్జెట్‌పై ప్రభావం చూపుతోందని జైరాం రమేశ్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ను ప్రస్తావించిన ఓ మీడియా కథనాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. కొన్ని ఆహార పదార్థాల ధరలు నిరంతరం పెరుగుతున్నాయని, దీంతో కుటుంబాల ఖర్చులు అధికమవుతున్నాయని ఆ కథనం పేర్కొన్నట్లు తెలిపారు. మరో కథనాన్ని ఉటంకిస్తూ పిస్తా, బాదం, జీడిపప్పు, యాలకుల ధరలు కూడా పెరిగాయని వెల్లడించారు.

**ఉల్లిపాయలు, చక్కెర ధరల పెరుగుదలపై విమర్శలు**

ప్రభుత్వ గణాంకాల ప్రకారం ద్రవ్యోల్బణం పెరుగుతోందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. గత నాలుగు నెలల్లో ఉల్లిపాయల ధరలు 85 శాతం, చక్కెర ధరలు 34 శాతం పెరిగాయని ఆయన తెలిపారు. గత నెలలోనే టమాటాల ధరలు 8.5 శాతం, కందిపప్పు ధరలు 3.5 శాతం, శనగపప్పు ధరలు 3.1 శాతం పెరిగాయని పేర్కొన్నారు. దీపావళికి ముందు కిలో బాదం ధర రూ.1,300కు చేరిందని, పచ్చి యాలకుల ధర కిలోకు రూ.300 మేర పెరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ధరల పెరుగుదలతో పండుగ జరుపుకోవాలా? కుటుంబ ఖర్చులను ఎలా నిర్వహించాలా? అనే సందిగ్ధంలో సగటు కుటుంబాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# తుమ్మిడిహెట్టికి అభ్యంతరం లేదు.. కమిటీ వేయండి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ నీటి అవసరాలకు సహకరిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కేంద్ర జలసంఘం అధ్యయనంతో పాటు రెండు రాష్ట్రాల అధికారులతో కూడిన కమిటీ అన్ని అంశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు. ముంపు, ప్రభావిత ప్రాంతానికి సంబంధించి ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్ వేదికగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### ఫడణవీస్ హామీ ఇచ్చారు

తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంపు అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?తో చర్చలు చాలా ఫలవంతంగా ముగిశాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి తమ ప్రతిపాదనను పెద్ద హృదయంతో పరిశీలించారని ఫడణవీస్?కు కృతజ్ఞతలు చెప్పారు. సాంకేతిక అంశాలతో పాటు ముంపు అంశాలపై అధ్యయనం చేసేందుకు అధికారుల కమిటీ ఏర్పాటు చేసేందుకు ఇరువైపులా అంగీకారం కుదిరిందని అన్నారు. మహారాష్ట్ర, అక్కడి ప్రజల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటూనే జాతీయ దృక్పథంతో ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, ప్రత్యేకించి గిరిజనుల జీవితాలను మార్చేందుకు తన వంతు సహకరిస్తానని ఫడణవీస్ హామీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిపాదనలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు.

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి

రాష్ట్ర ప్రతిపాదనపై మహారాష్ట్ర సీఎం సానుకూలంగా స్పందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. సమావేశం ప్రారంభంలో ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన ఆయన సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందలేదన్నారు. ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను పేర్కొన్నారు. ఆదిలాబాద్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, ఎస్బీ చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి వివిధ దశల్లో ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. ఐదు దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగినప్పటికీ ఆశించిన పురోగతి లేదని తెలిపారు. 2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును



148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందన్న ఆయన ఆ ఎత్తుతో నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని వివరించారు.

### 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట

ప్రాజెక్టు నిర్వహణ వ్యయం కూడా ముఖ్యమైన అంశమని, గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమని వివరించారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాల పరంగా ఈ ప్రతిపాదనకు ఉన్న ప్రాధాన్యాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అక్కడ అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు. తెలంగాణ–మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. వెనుకబడిన అటవీ ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొన్నారు. కుమురం భీం సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాట కాలం నుంచి ఆ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

### గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు

దశాబ్దాలుగా వారి ఆకాంక్షలు నెరవేరలేదన్న రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదన్నా సీఎం రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్న ఆయన పరస్పర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన దేవేంద్ర ఫడణవీస్ తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోమారు పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని మహారాష్ట్ర సీఎం తెలిపారు. అయితే, తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు.

### ప్రతికూల ప్రభావం లేకపోతే

మహారాష్ట్రకు, తమ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు అభ్యంతరం లేదని ఫడణవీస్ తెలిపారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్నేహభావం, సోదరభావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర పలు అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుందని గుర్తుచేశారు. పరస్పర చర్చలు, సహకారంతో ఆయా సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని వివరించారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయంలో కేంద్ర జలసంఘం తన పరిధిలో అవసరమైన అధ్యయనాలు చేపడుతుందని, సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందని అన్నారు. ఈలోపు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలని అన్నారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించి ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం

దేశంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని గిరిజనులు, ఆదివాసీలు, అభివృద్ధి అవకాశాలు అందని వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్?లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన ఫడ్నవీస్ సదస్సులో పాల్గొనేందుకు ఆసక్తి ఉందని, హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

# హేట్ స్పీచ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన హేట్ స్పీచ్ బిల్లును ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. బిల్లులోని పలు నిబంధనలు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, రాజకీయ విమర్శలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు శాసనసభ సెలక్ట్ కమిటీ ఛైర్మన్?కు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ సవివరమైన మెమోరాండం సమర్పించారు.

### స్పష్టమైన నిర్వచనాలు లేవు

హేట్ స్పీచ్, హేట్ క్రైమ్స్‌ను నిరోధించడంలో తమ పార్టీకి అభ్యంతరం లేదని స్పష్టం చేసిన బీఆర్ఎస్ హింసకు ప్రేరేపించే ప్రసంగాలు, వ్యక్తులపై దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందేనని పేర్కొంది. అయితే, బిల్లులోని నిర్వచనాలు విస్తృతంగా ఉండటం, నేర నిర్ధారణకు స్పష్టమైన ప్రమాణాలు లేకపోవడం, అధికారులకు విస్తృత అధికారాలు కల్పించడం వల్ల చట్టం దుర్వినియోగమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. బిల్లులోని 'హేట్ స్పీచ్', 'శత్రుత్వం', 'ద్వేషం', 'అసౌకర్యం కలిగించే వ్యాఖ్యలు' వంటి పదాలకు స్పష్టమైన నిర్వచనాలు లేవని అభ్యంతరం తెలిపింది. రాజకీయ విమర్శలు, ప్రభుత్వ విధానాలపై అసమ్మతి, మీడియా కథనాలు, ప్రజా సమస్యలపై చర్చలను కూడా నేరాల పరిధిలోకి తీసుకొచ్చే ప్రమాదం ఉందని పేర్కొంది. కేవలం విమర్శాత్మక వ్యాఖ్యలు చేసినంత మాత్రాన వాటిని నేరంగా పరిగణించకూడదని, హింసకు ప్రేరేపించే ఉద్దేశం, నిర్దిష్ట సందర్భం, వాస్తవమైన హాని జరిగే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సూచించింది.

### దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది

రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఛ) కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛను పరిరక్షించాల్సిన అవసరాన్ని బీఆర్ఎస్ పేర్కొంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులను ప్రస్తావించిన ఆ పార్టీ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు, రాజకీయ అసమ్మతిని వ్యక్తం చేసే స్వేచ్ఛ కీలకమని పేర్కొంది. బిల్లులో ప్రతిపాదించిన శిక్షలు, అరెస్టు అధికారాలు, ముందస్తు నిరోధక చర్యలపై కూడా బీఆర్ఎస్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొన్ని నిబంధనల ప్రకారం నాన్ బెయిలబుల్ నేరాలు, వారెంట్ లేకుండా అరెస్టు చేసే అవకాశం, ముందస్తు నిరోధక ఆదేశాలు అమలులోకి వస్తే అవి రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలపై దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రభుత్వ అధికారుల విచక్షణాధికారాలకు పరిమితులు ఉండాలని, అరెస్టులకు స్పష్టమైన కారణాలు, న్యాయపరమైన పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని సూచించింది. తప్పుడు లేదా రాజకీయ ప్రేరేపిత ఫిర్యాదులకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల హక్కులను కాపాడాలని పేర్కొంది.

### 30 రోజుల గడువు ఇవ్వాలి

హేట్ స్పీచ్ బిల్లును యథాతథంగా ఆమోదించకుండా ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ కోరింది. ఒకవేళ బిల్లును కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తే, అందులో సమగ్ర మార్పులు చేయాలని సూచించింది. హింసకు ప్రేరేపించే ఉద్దేశంతో కూడిన ప్రసంగాలకే చట్టాన్ని పరిమితం చేయడం, హేట్ స్పీచ్‌ను ఇతర నేరాల నుంచి స్పష్టంగా వేరు చేయడం, అరెస్టులు, నిరోధక చర్యలకు న్యాయపరమైన రక్షణ కల్పించడం వంటి ప్రతిపాదనలను బీఆర్ఎస్ పార్టీ చేసింది. బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణకు కనీసం 30 రోజుల గడువు ఇవ్వాలని కోరింది. తెలుగు, ఉర్దూతో పాటు ఆంగ్లంలోనూ బిల్లును అందుబాటులో ఉంచాలని జర్నలిస్టులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ ప్రతినిధులు, సాంకేతిక రంగ నిపుణుల అభిప్రాయాలను సెలెక్ట్ కమిటీ సేకరించాలని విజ్ఞప్తి చేసింది.

# అర్నాబ్ తుపాను ప్రభావం - తెలంగాణకు భారీ వర్ష సూచన

వర్షాలు లేక ఎండిపోతున్న పంటలు చూసి అల్లాడుతున్న రైతులకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం శుభవార్త చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నాబ్ తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రేపు, ఎల్లుండి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. రేపు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమ కొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

### పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను జారీ

ఎల్లుండి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్ బాద్ జిల్లాల్లో అతిభారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు వాతావరణ శాఖ



ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.

### ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటే అవకాశం

అర్నాబ్ తుఫాను సాయంత్రానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. అనంతరం, రేపటికి అదే ప్రాంతంలో అతి తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. ఆ తరువాత ఈ తుఫాను వాయువ్య దిశగా కదులుతూ, ఎల్లుండి ఉదయం నుంచి మధ్యాహ్నానికి ముందు సమయంలో ఏపీలోని బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో ఇది అతి తీవ్ర తుఫానుగా ఉండే అవకాశం ఉంది. ఆ సమయంలో గరిష్ఠంగా నిరంతర గాలుల వేగం గంటకు 115--125 కి.మీ. ఉండవచ్చు. గాలుల వేగం అప్పుడప్పుడు గంటకు 140 కి.మీ. వరకు పెరిగే అవకాశం ఉంది.

### అప్రమత్తమైన టీజీఎస్‌పీడీసీఎల్

తుఫాను ప్రభావంపై టీజీఎస్‌పీడీసీఎల్ అప్రమత్తమైంది. అత్యవసర మరమ్మతులకు సిబ్బంది, సామగ్రి సిద్ధం చేయాలని ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి.పాటిల్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. తుఫాను ప్రభావంతో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎండీ జితేశ్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయకుండా, అత్యవసర విధులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది, వాహనాలు, మరమ్మతు సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, సర్కిల్, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తంగా ఉంచి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో వేగంతో పాటు భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దని, వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అంతరాయాలపై ఫిర్యాదుల కోసం 1912 టోల్‌ఫ్రీ నంబర్?ను సంప్రదించాలని సూచించారు.

## మాకూ కావాలి ఓ జాబ్ కార్డు!

**హైదరాబాద్:** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు, వ్యవసాయ పనులు తగ్గుతాయన్న ఆందోళన గ్రామీణ ప్రజలను ఉపాధి హామీ పనుల వైపు మళ్లిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం జీరాంజీ పథకం కింద కొత్త జాబ్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. ఈ ప్రక్రియకు గ్రామీణ కుటుంబాల నుంచి స్పందన లభిస్తోంది. ఈ నెల ప్రారంభం నుంచి కొత్త జాబ్ కార్డుల కోసం 2,25,302 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ఇప్పటివరకు 39,188 కుటుంబాలకు కార్డులు జారీ చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటి ద్వారా 1,90,184 మంది లబ్ధి పొందనున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల సాగు తగ్గితే వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. యాసంగి సాగుపైనా అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో గ్రామీణులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంపై దృష్టి సారించింది.

### కొత్త కార్డుల కోసం భారీగా దరఖాస్తులు

18 ఏళ్లు నిండినా ఇప్పటివరకు జాబ్ కార్డులు పొందని వారికి కొత్తగా కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గ్రామాల్లో చాటింపు వేయించి పంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తులను ఆహ్వానించారు. రాష్ట్రంలోని 12,760 గ్రామాల నుంచి 2,25,302 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఇప్పటివరకు జారీ చేసిన కార్డుల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 2,800 కుటుంబాలకు కార్డులు అందినట్లు సమాచారం. ఆదివాసీ, గిరిజన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో కొత్త కార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కొత్తగా జారీ చేస్తున్న కార్డులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 52,51,582 కుటుంబాలకు చెందిన సుమారు 1.02 కోట్ల మంది జాబ్ కార్డులు పొందినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

### ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్

జీరాంజీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను విస్తృతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కూలీల సమీకరణ, పనుల కేటాయింపు, పనుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు నిర్ణయించాయి. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మేట్లను ఎంపిక చేయాలని జిల్లాల గ్రామీణాభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి. ప్రస్తుతం గ్రామాల్లో కూలీలను గుర్తించడం, పనులకు తీసుకెళ్లడం వంటి బాధ్యతలను క్షేత్ర సహాయకులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ అర్హులైన వారందరికీ అవసరమైన స్థాయిలో ఉపాధి అందడం లేదని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో మేట్ల నియామకంతో పనుల నిర్వహణను మరింత సమర్థంగా చేపట్టాలని నిర్ణయించారు. ఎంపిక చేసిన మేట్ల వివరాలను జిల్లాల వారీగా నివేదించాలని, వారి విధులు, బాధ్యతలపై మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇవ్వాలని అధికారులు సూచించారు.

### వర్షాభావ పరిస్థితులతో ఉపాధిపై ఆశలు

ఈ సీజన్‌లో తగిన వర్షాలు కురవకపోతే వ్యవసాయ పనులకు ఆటంకం కలగడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామీణ కుటుంబాలకు ఉపాధి హామీ పనులు కీలకంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో జీరాంజీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. గతేడాదితో పోలిస్తే ఈసారి పని దినాలు 25 శాతం పెరగడం, అదనంగా 95 రకాల పనులను చేర్చడం గ్రామీణ కూలీలకు కొంత మేర ప్రయోజనం కలిగించే అవకాశముంది. కొత్త జాబ్ కార్డుల జారీ, మేట్ల నియామకం, పనుల విస్తరణ ద్వారా అర్హులైన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది

## తెలంగాణలో వడ్లకు రికార్డు ధర..

-మొదటిపేజీ తరువాయి

పోలిస్తే సుమారు 14 శాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావం వంటి కారణాలతో దిగుబడిపై అంచనాలు మారాయి. ఇదే సమయంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రైవేట్ వ్యాపారులు, రైస్ మిల్లర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. కొందరు వ్యాపారులు రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీ పంటను కొనుగోలు చేస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో పోటీ పెరిగింది. ఫలితంగా, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

### ప్రభుత్వానికి సవాల్.. వినియోగదారులపై భారం

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం ఏ–గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,461 మద్దతు ధర ప్రకటించగా, ఎంపిక చేసిన 7 సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి అమ్మితే రైతుకు గరిష్ఠంగా రూ. 2,961 లభిస్తుంది. అయితే, బహిరంగ మార్కెట్‌లో రూ. 3,500 ధర పలుకుతుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) కోసం సన్న బియ్యాన్ని సేకరించాలనుకుంటున్న ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. మరోవైపు, ఈ ధరల పెరుగుదల ప్రభావం సామాన్య వినియోగదారులపై పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో సన్న రకం బియ్యం కిలో ధర రూ. 90 నుంచి రూ. 100కి చేరింది.

### రైతుల హర్షం.. ప్రభుత్వ స్పందన

"వరికి ఒక్కసారిగా ఇంత ధర పెరుగుతుందని అనుకోలేదు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని ఓ రైతు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, సన్న రకం బియ్యం ధరల పెరుగుదలకు ఎల్ నినో ప్రభావమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను సన్న రకం వరి సాగును ప్రోత్సహించినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఇప్పుడు దాని ప్రయోజనం రైతులకు అందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 'జై శ్రీరామ్' రకంతో పాటు, ఆర్ఎన్ఆర్ వంటి ఇతర సన్న రకాలకు కూడా క్వింటాలుకు రూ. 4,300 వరకు ధర పలుకుతోంది. రాబోయే నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట కోతలు పూర్తిస్థాయికి చేరిన తర్వాత ధరల తీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## కొడంగల్‌లోని రేడియల్ రోడ్డు నిర్మాణానికి చకచకా అడుగులు

కొడంగల్ నియోజకవర్గంలో రేడియల్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో నిర్మించనున్న ఈ 81 కిలోమీటర్ల పొడవైన రహదారి బుద్వేల్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ప్రారంభమై షాబాద్, పరిగి, దోమ మండలాల మీదుగా దుద్యాల మండలంలోని హకీంపేటను కలుపుతూ నాచారం వరకు సాగనుంది. 75 మీటర్ల వెడల్పుతో 6 లేన్ల రహదారిగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లిలో 99 ఎకరాలు అలాగే పరిగి నియోజకవర్గంలో మరో 400 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.3,295 కోట్లు వెచ్చించనున్నారు. ఈ రహదారి నిర్మాణ బాధ్యతలను హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ)కి అప్పగించారు. ఏడాదిన్నర కాలంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నవంబర్ 9న ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్?ఆర్?ఆర్?) రెండూ కొడంగల్ నియోజకవర్గానికి అనుసంధానం కానున్నాయి.

### మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు శ్రీకారం

ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా దుద్యాల మండలంలో సుమారు 1,300 ఎకరాల విస్తీర్ణంలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేసే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పరిగి మండలంలోని రాపోల్, కాండ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు, షాబాద్ మండలంలో కారిడార్, దోమ మండలంలో అందుబాటులోకి రానున్న పారిశ్రామిక జోన్‌ను దృష్టిలో ఉంచుకొని దీన్ని నిర్మిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్?పోర్టు నుంచి కనెక్టివిటీ ఉండటంతో ఇక్కడి పరిశ్రమలకు అవసరమైన ముడిసరకు సులభంగా, వేగంగా చేరనుంది.

### మూడు జిల్లాలను కలుపుతూ

జాతీయ రహదారి 167ను కలుపుతూ మూడు జిల్లాల గుండా వెళ్లేలా కొత్త రహదారిని నిర్మించనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని బుద్వేల్ నుంచి షాబాద్, కొందుర్గు, పరిగి, చౌదరిగూడెం, దోమ మండలాల మీదుగా సాగుతూ దుద్యాల మండలంలోని పోలెపల్లి, హకీంపేటలను కలుపుతూ, నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలం నాచారం వరకు సాగనుంది.



# రవిబాబు హారర్ సినిమాలో కంగనా రనౌత్

వైవిధ్యమైన కథలు, విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు రవిబాబు మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'రేజర్'తో ప్రేక్షకులను పలకరించిన ఆయన.. ఇప్పుడు హారర్ కథాంశంతో సినిమా తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించబోతున్నారనే వార్తలు సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముందస్తు పనులు పూర్తయ్యాయని, చిత్రీకరణ కూడా రహస్యంగా జరుగుతోందని కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. కంగనా నిజంగానే ఈ సినిమాలో నటిస్తున్నారా? ఒకవేళ నటిస్తే ఆమె పాత్ర ఎలా ఉండబోతోంది? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.కంగనా రనౌత్ వంటి బాలీవుడ్ స్టార్.. రవిబాబు దర్శకత్వంలో హారర్ సినిమాలో నటించబోతున్నారనే ప్రచారం నిజమైతే ఈ ప్రాజెక్టుపై అంచనాలు పెరిగే అవకాశం ఉంది. కంగనా రనౌత్ గతంలో ప్రభాస్ కథానాయకుడిగా నటించిన 'ఏక్ నిరంజన్' సినిమాలో హీరోయిన్‌గా కనిపించారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ద్వారా ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అదే ఆమె నటించిన ఏకైక తెలుగు చిత్రంగా ఇప్పటివరకు గుర్తింపు పొందింది. ఇప్పుడు రవిబాబు దర్శకత్వంలో హారర్ సినిమా చేస్తున్నారనే ప్రచారం నిజమైతే.. దాదాపు 17 ఏళ్ల తర్వాత ఆమె మరోసారి తెలుగు సినిమాలో కనిపించే అవకాశం ఉంటుంది. దీంతో ఈ వార్తపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు కంగనా రనౌత్ ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'క్వీన్ 2', 'సర్కిల్', 'తను వెడ్స్ మను 3' వంటి ప్రాజెక్టులకు సంబంధించి వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తెలుగు సినిమా చేయబోతున్నారనే ప్రచారం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది.అయితే రవిబాబు దర్శకత్వంలో తెరకెక్కనున్నట్లు చెబుతున్న హారర్ సినిమాలో కంగనా నటిస్తున్నారా? చిత్రీకరణ నిజంగానే ప్రారంభమైందా? అనే అంశాలపై ఆమె బృందం లేదా చిత్రబృందం నుంచి అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. అప్పటివరకు ఈ క్రేజీ కాంబినేషన్‌పై వస్తున్న వార్తలను ప్రచారంగానే పరిగణించాలి.

# ప్రభాస్ 'ఫౌజీ'కి చిక్కులు.. నేతాజీ చరిత్రను వక్రీకరించారంటూ దర్శకుడిపై విమర్శలు!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఫౌజీ' చుట్టూ వివాదం మొదలైనట్లు వార్తలు వస్తున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్రకు సంబంధించిన అంశాలను సినిమాలో వక్రీకరించారనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఈ విషయంపై నేతాజీ మనవడు, ఆయన కుటుంబానికి చెందిన చంద్రకుమార్ బోస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. చరిత్రను తప్పుగా చూపించినందుకు చిత్ర దర్శకుడు భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితానికి సంబంధించిన అంశాలను చిత్రాల్లో చూపించే విషయంలో దర్శకులు జాగ్రత్తగా వ్యవహరించాలని చంద్రకుమార్ బోస్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా నేతాజీ, జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్‌తో సమావేశమైన సందర్భాన్ని సినిమాలో తప్పుగా చిత్రీకరించారనే ఆరోపణలు ఆయన చేశారు. స్వాతంత్ర్య పోరాటం, దానికి నాయకత్వం వహించిన ప్రముఖుల గురించి సినిమాలు తీయడానికి చిత్రనిర్మాతలకు స్వేచ్ఛ ఉంది కాని, సృజనాత్మక స్వేచ్ఛ పేరుతో చారిత్రక వాస్తవాలను వక్రీకరించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ నాయకుల గురించి సినిమాలు తీసేటప్పుడు వాస్తవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రకుమార్ బోస్ వ్యాఖ్యానించారు. చారిత్రక అంశాలను తప్పుగా చూపిస్తూ కల్పిత కథనాలను జోడించడం నేరంతో సమానమని ఆయన అభిప్రాయపడ్డారు. నేతాజీ హిట్లర్‌తో జరిపిన భేటీకి సంబంధించిన అంశాలను వక్రీకరించడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుడి స్థాయిని తగ్గించినట్లుగా సినిమా ఉందని ఆయన ఆరోపించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 'ఫౌజీ' దర్శకుడు భారత ప్రజలకు, దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని గౌరవించే వారందరికీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభాస్ నటిస్తున్న 'ఫౌజీ'పై వచ్చిన ఈ ఆరోపణలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే చంద్రకుమార్ బోస్ చేసిన ఆరోపణలకు సంబంధించి చిత్రబృందం అధికారికంగా స్పందిస్తుందా, సినిమాలో నేతాజీకి సంబంధించిన సన్నివేశాలను ఏ విధంగా చిత్రీకరించారు? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వివాదానికి సంబంధించి ఆరోపణలు మాత్రమే వెలుగులోకి వచ్చాయి. చిత్రబృందం వివరణ లేదా సినిమాలోని సంబంధిత సన్నివేశాలపై పూర్తి సమాచారం అందుబాటులోకి వచ్చిన తర్వాతే ఈ అంశంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వరుస పాన్ ఇండియా సినిమాలతో గోపీచంద్ కమ్‌బ్యాక్..




టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ వరుస పరాజయాల నుంచి బయటపడి సాలిడ్ కమ్‌బ్యాక్ ఇవ్వాలని పట్టుదలతో ఉన్నారు. గతంలో తనకు విజయాలు అందించిన తరహా కథలకే పరిమితం కాకుండా, కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సినిమాలతోనైనా బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని గోపీచంద్ ప్రయత్నిస్తున్నారు. గోపీచంద్ నటిస్తున్న చిత్రాల్లో 'భరతవర్ష' ఒకటి. సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి సారించింది. ఇటీవల విడుదల చేసిన 'అమ్మ కదిలి వచ్చే' పాటతో సినిమా సంగీత ప్రచారాన్ని కూడా ప్రారంభించారు. విభిన్నమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాపై గోపీచంద్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గత చిత్రాలకు భిన్నంగా ఈ సినిమా ఆయన కెరీర్‌కు ఎలాంటి మలుపు తీసుకొస్తుందోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు గోపీచంద్ 'సింగా' అనే పాన్ ఇండియా చిత్రంలోనూ నటిస్తున్నారు. ఈ సినిమాతో స్టంట్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే సగానికిపైగా పూర్తయినట్లు తెలుస్తోంది.ఈ సినిమాకు సామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్ గోపీచంద్ పాత్రపై ఆసక్తిని పెంచింది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఆయన కెరీర్‌లో మరో కీలక ప్రాజెక్టుగా నిలవనుంది. ప్రస్తుతం 'భరతవర్ష', 'సింగా' చిత్రాలతో బిజీగా ఉన్న గోపీచంద్.. విడుదల తేదీల విషయంలో మాత్రం తొందరపడటం లేదని తెలుస్తోంది. ఒక సినిమా షూటింగ్ పూర్తవగా, మరో సినిమా సగానికిపైగా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అయినప్పటికీ ఇప్పటివరకు ఈ రెండు సినిమాల విడుదల తేదీలను ప్రకటించలేదు. చిత్రీకరణ, నిర్మాణానంతర పనులు, ఇతర ఏర్పాట్లు పూర్తిగా సిద్ధమైన తర్వాతే విడుదల తేదీని ప్రకటించాలని చిత్ర బృందాలు భావిస్తున్నట్లు సమాచారం. ముందుగానే తేదీ ప్రకటించి, చివరి నిమిషంలో వాయిదా వేయాల్సిన పరిస్థితి రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. గోపీచంద్ గత కొంతకాలంగా ఆశించిన విజయాలను అందుకోలేకపోతున్నారు. దీంతో ఈసారి కథల ఎంపికలో కొత్తదనానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తోంది.

# జైలర్ 2 బాక్సాఫీస్ సునామీ..

సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారని ట్రేడ్ వర్గాల గణాంకాలు చెబుతున్నాయి. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన మొదటి వారంలోనే మంచి వసూళ్లు సాధించిన ఈ చిత్రం.. రెండో వారాంతంలోనూ అదే జోరును కొనసాగించినట్లు సమాచారం. ట్రేడ్ అంచనాల ప్రకారం, కేవలం 11 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.700 కోట్ల గ్రాస్ వసూళ్ల మార్కును దాటింది. దీంతో రజనీకాంత్ అభిమానుల్లో ఈ సినిమాపై ఉత్సాహం మరింత పెరిగింది. సాధారణంగా భారీ అంచనాలతో విడుదలైన సినిమాలకు తొలి వారాంతంలో మంచి వసూళ్లు వచ్చినప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. అయితే 'జైలర్ 2' విషయంలో రెండో వారాంతంలోనూ వసూళ్ల జోరు కొనసాగినట్లు ట్రేడ్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా రెండో ఆదివారం సినిమా కలెక్షన్లు పెరిగినట్లు సమాచారం. ఆ ఒక్క రోజే దేశవ్యాప్తంగా సుమారు రూ.25.70 కోట్ల నికర వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ గణాంకాలు పేర్కొంటున్నాయి. రెండో వారాంతంలోని మూడు రోజుల్లో కలిపి దాదాపు రూ.64.35 కోట్ల నెట్ వసూళ్లు వచ్చినట్లు అంచనా. ట్రేడ్ వర్గాల గణాంకాల ప్రకారం, 'జైలర్ 2' ప్రపంచవ్యాప్త గ్రాస్ వసూళ్లు రూ.710.35 కోట్లకు చేరినట్లు సమాచారం. ఇందులో దేశీయ మార్కెట్ నుంచి సుమారు రూ.466.85 కోట్లు, విదేశీ మార్కెట్ల నుంచి దాదాపు రూ.243.50 కోట్ల గ్రాస్ వచ్చినట్లు అంచనాలు చెబుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా నికర వసూళ్లు సుమారు రూ.398.70 కోట్లకు చేరినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదే జోరు కొనసాగితే త్వరలోనే రూ.400 కోట్ల నెట్ మార్కును కూడా అందుకునే అవకాశం ఉంది. అయితే ఇవి ట్రేడ్ అంచనాల ఆధారంగా వచ్చిన గణాంకాలు కావడంతో, అధికారిక వసూళ్ల వివరాలతో పోల్చి చూడాల్సి ఉంటుంది.




printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512